Vol. III

No. 2

26th June, 1978.
(Monday)
5 Ashadh, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| CONTENTS | PAGES |
|---|---|
| Oral Answers to Questions | .. 81 |
| Matter under Rule 329 : | |
| Conversion of shor tterm loans into long term loans in Cyclone affected areas | .. 108 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : Proposed strike by the work charged N.M.R. employees and Labourers | .. 111 |
| re : Glut in the Tobacco Market | .. 114 |
| Condolence Motion : | |
| On demise of Sri M. Krishna Reddy, former M.L.A. | .. 118 |
| Papers laid on the table | .. 119 |
| Papers placed on the Table: | |
| Decisions of the B.A.C. | .. 120 |
| Announcement re : | |
| (1) Time fixed for the receipt of the Amendments to Bills | .. 120 |
| (2) Joining of some M.L.As. in Congress (I) | .. 120 |
| (3) Panel of Chairmen | .. 121 |
| (4) Nomination of the Minister for Excise and Legislative Affairs as Member of B.A.C. | .. 121 |

[Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1979

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

Second Day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Monday, the 26th June, 1978.

The House met at Eleven of the Clock.

(MR. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

### Enquiry Into The Sale of Fertilizers By The State Marketing Federation

16—

*264 Q.-Sri S. Jaipal Reddy (Kalvakurti):—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the Joint Registrar of Cooperative Societies conducted an enquiry into the sale of fertilizers by the State Marketing Federation;

(b if so, the irregularities detected by him; and

(c) the action taken against persons responsible ?

సహకార శాఖా మాత్యులు (యస్. అమరనాథ రెడ్డి) :—(ఎ) అవునండీ. 1974 లో మార్కెటింగు సమాఖ్య ఆర్మూరు సహకార మార్కెటింగు సంఘానికి పంపిణీ చేసిన ఎరువులు గురించి వచ్చిన కొన్ని ఫిర్యాదులపై జాయింటు రిజిస్ట్రారు విచారణ జరిపారు. అ సమాఖ్య కార్యకలాపాలపై కూడా జాయింటు రిజిస్ట్రారు ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టంలోని 51 వ విభాగం క్రింద ప్రస్తుతం సమగ్రమైన విచారణ జరుపుతున్నారు.

(బి) 1974 లో జరిపిన విచారణలో, ప్రధానంగా ఈ క్రింది రెండు అవకతవకలు జరిగినట్లు తెలిసింది.

(i) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య ఆర్.ఆర్. నెం. 095085 ద్వారా రవాణా చేసిన 445 ఎ.ఎస్.పి.20: 20 బస్తాలు ఆర్మూరు సహకార మార్కెటింగు సంఘం పుస్తకాలలో జమ వ్రాయలేదు.

---

*An asterisk before the name indicates confirmation by the member.



6—1

(ii) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు సమాఖ్య తమ ఫీల్డు అసిస్టెంటు శ్రీ సి. దేవేంద్రరెడ్డి ద్వారా నిజామాబాదులోని సెంట్రల్ వేర్ హౌసింగు కార్పొరేషను గిడ్డంగి నుండి విడుదల చేయించిన 600 యూరియా బస్తాలు ఆర్మూరు సహకార మార్కెటింగు సంఘం పుస్తకాలలో జమ వ్రాయలేదు.

సమగ్రమైన విచారణ జరుగుతున్నది.

(సి) ఆర్మూరు సహకార మార్కెటింగు సంఘం విషయంలో వచ్చిన ఫిర్యాదులు గురించి 1971 లో విచారణ జరపబడింది. ఆ విచారణలో కనుగొన్న విషయాలు బాధ్యులైన వ్యక్తులకై జయప్రదమైన అభియోగం తేవడానికి కనుగొన్న నిర్ణయాలు సమగ్రంగా లేనందున నిజామాబాదు కలెక్టరు ఆ కేసును తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాదులోని సి. ఐ. డి క్రైం బ్రాంచికి అప్పగించారు.

Sri S. Jaipal Reddy :—

The Minister referred to irregularities found in Co-operative Marketing Society, Armoor. The question is about the irregularities in the State Marketing Federation and the Minister was good enough to reffer to some of them, What about the enquiry to be conducted into the affairs of Marketing Federation ? In fact he himself admitted that there was omission in the records of Marketing Federation in regard to the sale of fertilisers.

శ్రీ యన్, అమరనాథరెడ్డి :—మార్కెఫెడ్ ద్వారా ఆర్మూర్ సొసైటీకి అప్పగించిన ఎరువుల విషయములో ఎక్కడెక్కడ ఇర్రెగ్యులారిటీస్ జరిగింది చెప్పాను. మార్కెఫెడ్ మీద సెక్షను 51 క్రింద విచారణ చేయడం జరుగుతున్నది. 51 ఎంక్వయిరీ అయిన వెంటనే ఆ విచారణ పత్రమును ఈ సభ ముందు పెడతాను.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :— 1974 లో ఎంక్వయిరీ జరిగింది. ఇప్పుడు 1978 లో వున్నాము. 4 సం.లు అయినది. ఇంకా ఎంక్వయిరీ జరుగుతోంది అంటున్నారు. సి.కి.సి.ఐ.డి.కి అప్పగించారు అంటే సమగ్రమైన దర్యాప్తు జరగనట్లా ? How many years does it take ? Does it not mean sleeping over the report made by the Joint Registrar ?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—1974 లో విచారణ జరిగింది. జాయింట్ రిజిష్ట్రార్ చేత ఎరువులకు సంబంధించిన అవకతవకలగురించి విచారణ జరిపించడం జరిగింది. సమగ్రమైన విచారణకు సి.బి సి ఐ. డి. కి అప్పగించడం జరిగింది. మార్కెఫెడ్, అక్కడ పనిచేసే తీరుపైన కంప్లైయింట్స్ రావడము వల్ల ఎరువుల విషయములోనే కాకుండా, మార్కెఫెడ్, అది చేసే బిజినెస్ పైన విచారణకు ఆదేశము యిచ్చాము. 6 నెలల్లో పూర్తి చేయించి సభయందు ఆ విచారణ పత్రాన్ని పెడతాను,

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—1974 లో ఎంక్వయిరీ జరిగినట్లు చెప్పారు. ఆర్మూరు సొసైటీకి సంబంధించిన ఎరువుల లావాదేవీల గురించి చర్య తీసుకొన్నామన్నారు. మార్క్‌ఫెడ్ కి సంబంధించి 51 ఎంక్వయిరీ జరుపుతున్నామన్నారు. మార్క్‌ఫెడ్ పైన 51 ఎంక్వయిరీ చేయడానికి వచ్చిన అభియోగాలు ఏమిటి ? ఎప్పుడు ఎంక్వయిరీ ప్రారంభించారు. 6 మాసాలు అని కాకుండా సాధ్యమైంత తొందరలోనే పూర్తి చేయిస్తారా ?

శ్రీ యన్. అమరనాథ రెడ్డి :— ఆర్మూరు సొసైటీ ఎరువులకు సంబంధించినంత వరకు ఎంక్వయిరీ అయినది. 51 ఎంక్వయిరీ వేయడం ఎందుకువచ్చిందంటే ఇది 40.50 కోట్లవ్యాపారానికి సంబంధించినది. ఎంక్వయిరీ నెలలో అవవచ్చు. 2 నెలల్లో పూర్తి అవవచ్చు. మార్క్‌ఫెడ్ మొత్తము అక్కౌంట్స్ ఆడిట్ చేయించి, ఎక్కడ డిఫెక్టు వుంది తెలుసుకొనడానికి టైము పడుతుంది అనే ఉద్దేశ్యముతో 6 నెలలని చెప్పాను

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు చెప్పినదాని నుంచే ఉదయిస్తున్నది ఈ ప్రశ్న.

శ్రీ యన్. అమరనాథ రెడ్డి:— ఎరువులవరకు విచారణ జరపడం అయినది. ఆర్మూరు సొసైటీకి బస్తాలు ఇువ్వడం, అక్కడ జమకాకుండా పోవడము జరిగింది. దానిపైన ఎంక్వయిరీ చేయడం జరిగింది 51 సెక్షను క్రింద ఎంక్వయిరీ ఇప్పుడు జరుగుతున్నది. 6 మాసాలలో పూర్తి చేయించి సభముందు పెడతాను.

శ్రీ పి. వెంకటరావు :— మార్క్‌ఫెడ్ దానికి అనుబంధ సంస్థలకు సంబంధించి జరిగిన అన్యాయాలపైన ప్రశ్న వుంటే మంత్రిగాను ఆర్మూరు సొసైటీ గురించి చెబుతున్నారు.

శ్రీ యన్. అమరనాథ రెడ్డి :—ఎరువుల వ్యవహారములో సమగ్రమయిన విచారణ జరిగింది. దానిలో రెండు ఇర్రెగులారిటీస్ కనిపించాయి.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—దానికి సంబంధించి వున్న అనుబంధ సంస్థలు మార్కెటింగ్ సొసైటీలు, జిల్లా మార్కెటింగు సొసైటీలకు సంబంధించి మొత్తము విచారణ చేయవలసిన అవసరం వుంటుంది. ఒక్క మార్క్‌ఫెడ్, పైన విచారణ చేస్తే తేలదు. ఏ జిల్లా ఫెడరేషన్‌లో ఎంత డబ్బు నాశనమైనది తరచు మనము యిక్కడ వింటూనే వుంటాము. మొత్తము వ్యవస్థను అంతా విచారణ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డి :—ఎరువులకు సంబంధించి 1974 లో ఫిర్యాదులు వస్తే మార్కెటింగ్ ఫెడరేషన్ ఆర్మూరు సొసైటీకి యిచ్చిన ఎరువులకు సంబంధించిన అవకతవకలు బయట పెట్టాము. దానికి సంబంధించిన బిజినెస్, ఫ్యాక్టరీస్, మిల్స్ అన్నింటిపైన 51 సెక్షన్ క్రింద ఎంక్వయిరీ జరుగుతున్నది. త్వరలోనే పూర్తి అవుతుంది.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :—ఎరువుల కుంభకోణము జరిగినఆర్మూరు సొసైటీ కేసును సి. బి. సిఐడి కి అప్పగించినది ఎప్పుడు? వారినుంచి ఎప్పటిలోగా రిపోర్టు రావాలని ఆదేశమిచ్చారు? వారి రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వము చర్య తీసుకోబోతుందా లేక వారంతవారే సి.బి.సిఐడి వారే ఆ ఫైండింగ్సుపైన చర్య తీసుకుంటారా?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—ఆర్మూరు కో ఆపరేటివ్ మార్కెటింగు సంఘం విషయంలో వచ్చిన ఫిర్యాదులు గురించి 1974 లో విచారణ జరపబడింది. ఆ విచారణలో కనుగొన్న విషయాలు బాధ్యులైన వ్యక్తులపై జయప్రదమైన అభియోగం తేవడానికి కనుగొన్న నిర్ణయాలు సమగ్రంగా లేనందున నిజామాబాదు కలెక్టరు ఆ కేసును తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాదులోని సి ఐడి. క్రైం బ్రాంచికి అప్పగించారు. అది ఏ స్టేజిలో వున్నది ఇన్ఫర్మేషన్ లేదు. 51 సెక్షన్ ఎంక్వయిరీ రిపోర్టుతో పాటు అది కూడ పెడతాను.

11–10 a m శ్రీ యం. ఓంకార్ :—టైమ్ లిమిట్ పెట్టారా అంటే తెలియదంటున్నారు. ఎప్పుడు వస్తుందని అడిగితే తెలియదంటున్నారు: వారంతట వారే వారి ఫయిండింగ్స్ మీద కేసు పెట్టటమా లేక మీరు రిఫర్ చేసిన తరువాత మీ సూచనల ప్రకారం వారు యాక్టు చేస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—సి.బి.సి ఐ.జీ.కి రిఫర్ చేసిన తరువాత మన సూచనలు అవశరం లేదు. చట్ట ప్రకారం వారు చర్య తీసుకుంటారు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—సి, బి సి, ఐ. డి. కి రిఫర్ చేసిన తరువాత నాన్ అఫిషియల్స్ తప్పించుకుంటున్నారు. ఆఫీసర్స్ చిక్కుకుంటున్నారు. కనుక అటువంటి ప్రమాదం లేకుండా జాగ్రత్త పడతారా ?

శ్రీ ఎన్, అమరనాథరెడ్డి :—జాగ్రత్త పడతాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—అభియోగంలో వున్న అధికారులెవరో, అనధికారులెవరో వారి పేర్లు చెబుతారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—మార్కెటింగ్ ఫెడరేషన్‌కు సంబంధించిన హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య తమ ఫీల్డు అసిస్టెంట్ శ్రీ దేవేందర్ రెడ్డి ద్వారా నిజామాబాదులోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగి నుండి చేయించినది. వీరు ఒక రెస్పాన్సిబుల్. అక్కడ అర్మూర్ కు సొసైటీకి సంబంధించిన పాలకవర్గం మరొక రెస్పాన్సిబుల్. ఎవరు రెస్పాన్సిబుల్ అవుతారో అది సి.బి. సి.ఐ.డి. వారు తెల్పాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి (పరవాడ) :—ఎరువుల అమ్మకానికి సంబంధించిన విచారణ పూర్తి అయినదా? పూర్తి అయితే దీనికి బాధ్యులు ఎవరు? వారిపై తీసుకున్న చర్య ఏమిటి? అలా బాధ్యులు ఎవరో తేలకపోతే 1974 లో జరిగిన దానికి ఇంత ఆలస్యం ఎందుకు జరిగింది? ఇంత ఆలస్యం కావటానికి కారకులు ఎవరు? వారిపై తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఎవరు బాధ్యులు ఎవరిపై నేరం పెట్టాలనేది తెలియకనే కలెక్టరు సి. ఐ. డి. కి రిఫర్ చేశారు. వారు విచారణ చేశారు. ఏమైనదో తెలుసుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :—అప్పటి ప్రభుత్వంలో జరిగిందేమో.

శ్రీ బి. శ్రీరామ్మూర్తి :—అప్పుడు మీరూ మేమూ అందరం వున్నాము. పొరబాటు జరిగినప్పుడు చర్య తీసుకోవడంలో ప్రతి ప్రభుత్వంపై బాధ్యత వుంది. అలా చర్య తీసుకోకపోతే అలా తీసుకోనని వారిది బాధ్యత. విచారణ పూర్తి అయినదంటారా, కాలేదంటారా ? విచారణ పూర్తి కాకపోతే దానికి కారకు లెవరు ? పూర్తి అయితే దోషులపై చర్య తీసుకోకపోవటానికి బాధ్యులు ఎవరు ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఇందులో రెండు విషయాలు వున్నాయి. ఎరువులకు సంబంధించిన ఫిర్యాదుపై 74 లో విచారణ జరిగింది. అర్మూర్ సొసైటీలో బస్తాల అమ్మకంలో పొరబాటు జరిగింది, యూరియా, 20, 20 ఎరువులకు సంబంధించి రసీదులు లేవు అనేది ఒకటి. మార్కెటింగ్ ఫెడరేషన్‌కు సంబంధించిన ఫీల్డు అసిస్టెంటు నిజామాబాద్‌లో వుంటారు కనుక నిజామాబాదు కలెక్టరుకు అధికారం ఇస్తే వారు సి.బి. సి ఐ.డి.కి రిఫర్ చేశారు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి ఏ స్టేజిలో వున్నదో కనుక్కొని తరువాత తెలుపుతాను.

శ్రీ బి. శ్రీరామ్మూర్తి :—నాలుగు సంవత్సరాలు అయినా ఏ స్టేజిలో వున్నదో చెప్పలేకపోవడం విచారకరం. ఎంత టైమ్‌లో పూర్తి కాగలదో చెప్పగలరా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—సి.బి;సి,ఐ.డి. కి రిఫర్ చేశామన్నారు. ఎవరు రెస్పాన్సిబులో, ఎవరిపై ఛార్జిషీటు పెట్టాలో అవి చూడాలి. ఆ వివరాలు నా దగ్గర లేవు, తెప్పించుకొని చూసి చెబుతాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—సెక్షన్ 51 క్రింద విచారణకు ఆదేశాలు ఇవ్వటానికి కారణం ఏమిటి ? వాటి స్వభావం ఏమిటి ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—సొసైటీలో అవకతవకలు వుంటే, ప్రాపర్‌గా జరగకపోతే వ్యాపారంలో లోపాలు, అనుమానాలు వుంటే విచారణ వేస్తారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—జనరల్‌గా కాదు. మార్క్‌ఫెడ్‌లో సెక్షన్ 51 క్రింద విచారణ వేయటానికి వున్న ప్రైమాఫేసి కేసు ఏమిటి ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—మార్క్‌ఫెడ్‌లో అవకతవకలు వున్నాయి. వ్యాపారంలో ఒడుదుడుకులు వున్నాయి, ఎకౌంట్స్ సరైన పంథాలో లేవనే ఉద్దేశంలో 51 ఎంక్వయిరీ వేశారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—జనరల్‌గా కాక స్పష్టమైన కారణం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—త్వరగా పూర్తి చేయిస్తే ప్రశ్నలు వుండవుకదా.

శ్రీ ఎన్. అమరనాధరెడ్డి :—తప్పకుండా చేయిస్తాము.

Sri S. Jaipal Reddy :-Sir, the Minister admitted that this issue was referred to the C. B. I. . . .

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—తెలుగులో మాట్లాడాలనే ఆదేశం మంత్రులకే వర్తిస్తుందా లేక సభ్యులకు కూడా వర్తిస్తుందా ?

మిస్టర్ స్పీకర్ :—ఇక్కడున్న యావన్మందికీ వర్తిస్తుంది. ఇంక్లూడింగ్ జైపాల్‌రెడ్డి.

Sri S. Jaipal Reddy :-Because there can be no decision in the face of the Rules Rules permit me to speak in English Language.

Mr. Speaker :-But, What is sauce for the goose is sauce for the gander.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి .—1974 లో సి. బి. సి. ఐ. డి. కి అప్పగించామని మంత్రిగారు అంగీకరించారు. అయిన ఇంతవరకూ ఫలితం లేదనడం అన్యాయంగా వుంది. ఇప్పుడు ఏ స్టేజిలో వున్నదో మంత్రిగారు చెప్పలేక పోవడం దురదృష్టకరం. నా ప్రశ్నలో స్పష్టంగా వుంది. The Action taken against the persons reeponsible; it cannot be separate question. It is an integral part of the question. This is only an illustrated example, ఈ ప్రశ్నను డిఫర్ చేయాలి. నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. సహకార రంగంలో వున్న అవినీతిపై తగు శ్రద్ధ తీసుకోవాలి. విచారలో జాయింట్ రిజిష్ట్రార్ రజ్వీ అప్పటి మార్క్‌ఫెడ్ ప్రెసిడెంటుమీద ఏమైనా రిమార్క్స్ పాస్ చేశారు? చేస్తే ఏమి చేశారు ?

Sri N. Amarnath Reddy : The question was the matter referred to the C.B.I., It was referred to C. B. I., అని సమాధానం చెప్పాను. రజ్వీగారు అప్పటి ప్రెసిడెంటుపై రిమార్క్స్ పాస్ చేశారా అంటే ఆ వివరాలు ఇప్పుడు నావద్ద లేవు. 51 సెక్షన్ విచారణ 64 లో వేసిందే గాక 75 లో కూడా వేశారు. సమగ్రమైన రిపోర్టు వచ్చిన తరువాత తెలియచేస్తాను.

మిస్టర్ స్పీకర్ :—రిపోర్టు రాలేదు, వచ్చిన తర్వాత చెపుతామని అంటున్నారు.

Sri S. Jaipal Reddy:—I am not getting the answer. I have put a question in regard to the report made by the then Joint Registrar, Sri Razvi.

The Minister does not know what was the content in the report. Whether the report concerned to the then Joint Registrar at all? The Minister does not know about the progress of the case, which was referred in the year 1974. It is a very bad state of affairs, Sir.

Mr. Speaker :—How can be the poor Minister held responsible? After all, he has come only three months back.

శ్రీ యన్. అమరనాథ రెడ్డి : – వేసిన ప్రశ్న ఎరువుల గురించి మార్కెటింగ్ ఫెడరేషన్‌లో అవకతవకలు జరిగాయా అనే ప్రశ్న, అవకతవకలు జరిగిన దానిపై విచారణకు ఆర్డర్ చేయడం జరిగింది. విచారణ చేసిన తరువాత ఎవరెవరు బాధ్యులో తేల్చడం జరిగింది. తేల్చిన తరువాత సి బి.సి.ఐ.డి.కి రిఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— నాలుగు సంవత్సరాల క్రితం రిఫర్ చేశారు. ఇప్పుడు ఏ స్టేజీలో వున్నది ? The Minister should have already collected the information about the stage at which the matter rests. I request that the question may kindly be deferred.

మిస్టర్ స్పీకర్ :—ఇది డిఫర్ చేయవలసిన అవసరం లేదు. ఏమి యాక్షన్ తీసుకున్నారు అని అడిగితే సి బి.సి.ఐ డి.కి రిఫర్ చేశామని సమాధానం ఇచ్చారు. దట్ ఈజ్ ది యాక్షన్ దె హావ్ టేకెన్.

Audit of accounts of the State Marketing Federation

17—

*298 Q,– Sri S. Jaipal Reddy:—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether the audit of Accounts of the State Marketing Federation is conducted annually;

(b) if not the reasons;

(c) if so, the period upto which audit has been completed; and

(d) whether any serious irregularities had been noticed?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—(ఎ) అవునండీ. అయితే అది ఈ తేదీ వరకు పూర్తిగా జరగలేదు.

(బి) లెక్కలు సక్రమంగా నిర్వహించనందున చాల పని ఆడిటు కాకుండా మిగిలిపోయింది.

(సి) 1974–75 వరకు ఆడిటు పూర్తి ఆయినది.

(డి) ఈ క్రింది తెలిపిన తీవ్రమైన అవకతవకలు కనుగొనబడినాయి :—

1. దుర్వినియోగపరిచిన రూ. 51,098.28 పైసల మొత్తాన్ని తిరిగి వసూలు చేయడానికి చర్య తీసుకోవడంలో ఆలస్యం జరిగింది

2. కొంతమంది కంట్రాక్టర్లపై దాఖలు చేసిన అమలు అర్జీల గురించి శ్రద్ధ తీసుకోలేదు. 11–20 a m

3. సభ్య సంఘాలు కొన్ని బాండ్లు, ప్రొనోట్లను లోప భూయిష్టంగా అమలు జరపడం వల్ల అవి అమలు జరుపుటకు వీలులేనిదిగా నిర్ణయించబడవచ్చు.

4. ఎరువుల లెక్కలు సక్రమంగా నిర్వహించబడలేదు.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి:—అధ్యక్షా. మార్క్‌ఫెడ్ ఎకౌంట్సు 74-75 వరకు జరిగినవి. మిగతా 4 సంవత్సరాలది జరుగ లేదు. ఇప్పటివరకు అన్ని యిర్రెగ్యులారిటీస్ వున్నవి. కాబట్టి దీనిపైన Markfed is now running into crores of rupees and crores of puplic funds are stinking in this. Would the Government agree for appointment of a House Committee of enquire? An enquiry under Section 51 is too meagre.

Mr. Speaker :—Already enquiry is going on in C.B.C.I.D. it is not only about fertilizess.

Sri S. Jaipal Reddy :—The only matter referred to in the report made by Sri Razvi is under the enquiry of the C.B.C,I.D. He has referred to many other stinking affairs in the field of corruption which should be looked into by a House Commlttee.

మిస్టర్ స్పీకర్ :—వేరే ఎంక్వయిరీ సమగ్రంగా జరుగుచున్నది.

శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రభుత్వం లంచగొండితనాన్ని ఎట్టి పరిస్థితులలోను సహించదని మనవిచేస్తున్నాను అందుకొరకు మార్క్‌ఫెడ్ పాలకవర్గాన్ని సూర్చి రిజిస్ట్రారు ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ను అధ్యక్షులుగా వేసి బాగా స్ట్రీమ్‌లైన్ చేసి అవకతవకలను సరిచేయడానికి 51 ఎంక్వయిరీ వేసి స్పెషల్ ఆడిటు స్టాఫ్‌ను వేసి బాగా ఆడిటు లోపాలను సరిదిద్దడానికి చూస్తున్నాము. బాధ్యులైనవారి మీద కఠినమైన చర్య తీసుకోడానికి యీ ప్రభుత్వం వెనుకాడదని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—లెక్కల లోపాలు సరిదిద్దుతారా ?

మిస్టర్ స్పీకర్ :—లెక్కల్లో అవకతవకలు రాకపోతే దేనిలో వస్తాయి ?

Sri S. Jaipal Reddy:—He must be thinking of white-washing everything.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—74-75 తరువాత ఆడిటు కాలేదన్నారు. దానికి కారణం లెక్కలు సరిగా తయారు కాలేదన్నారు.

మిస్టర్ స్పీకర్ :—లెక్కలు లేవు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు —లెక్కలు లేకపోవడమో తయారు కాకపోవడమో దానిమీద 51 ఎంక్వయిరీ పెట్టారు. దానికి బాధ్యులైన వారి మీద చర్య తీసుకున్నారా ?

మిస్టరు స్పీకరు :—ఆడిటు పూర్తికాలేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—లెక్కలు తయారు చేయని, ఆడిటు చేయని వ్యక్తులు వున్నారు.

Mr. Speaker:— Auditors must go into the matter first. వారు చెప్పాలి. చెప్పిన తరువాత ఎంక్వయిరీ జరిగి చర్య తీసుకుంటారు. 74-75 వరకు ఆడిటు అయి తరువాత కాలేదు. ఆడిటర్స్‌ను పంపించితే వారు లెక్కలు లేవని చెప్పిన తరువాత చర్య తీసుకుంటారు. అందువల్ల ఆడిటర్సును పంపించి చర్య తీసుకుంటున్నట్లు చెప్పారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— లెక్కలు తయారుగా లేవు అన్నారు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— ఆడిటు కాకుండా వుండేదానికి కారణాలను చెప్పాను. 51 ఎంక్వయిరీ వుంది. ఆడిటు యిప్పుడు చేస్తున్నారు. ఏ కారణాల వల్ల ఆడిటు చేయలేదో రీజన్సు యింతకుముందు చెప్పాను. ఆడిటు త్వరగా చేయించి, 51 రిపోర్టు, ఆడిటు రిపోర్టు కావాలంటే మీ ముందు పెట్టడానికి ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— టేబులు మీద పెట్టించండి.

Mr. Speaker:—Yes.

LAND HANDED OVER TO KURNOOL Z P. BY THE BELLARY DISTRICT BOARD

18—

*22 Q.—Sri Bhattam Sriramamurthy:—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) Whether it is a fact that efforts are being made to locate 5,000 acres of land in Adoni and Aluru Taluks which had been handed over to Kurnool Zilla Parishad by the Bellary District Board after Re-organisation of the State;

(b) if so, the stage at which the matter stands now ; and

(c) Persons responsible for the failure to take possession of the land all these year?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీ ఎన్. చార్లెస్):- ఎ. కాదండి. బళ్ళారి జిల్లా బోర్డు పూర్వపు కర్నూలు బోర్డుకు వాస్తవానికి దళబంసం యినాం భూములను బదలీ చేసింది. వాటి విస్తీర్ణం 1985.68 ఎకరాలు మాత్రమే. 5 వేల ఎకరాలు కాదు అంతేగాకుండా యీ భూములు 1956, 60 వ సంవత్సరములో ఆయా గ్రామ పంచాయతీలకు బదలీ చేయబడినవి.

బి. ఈ ప్రశ్నకు తావు లేదండి.

సి. ఈ ప్రశ్నకు తావు లేదండి.

శ్రీ పి సుబ్బయ్య :— అధ్యక్షా, మినిష్టరుగారు వుండగా సెక్రటరీ జవాబు చెప్పవచ్చునా ? దీని మీద తమరు రూలింగు యివ్వాలి.

మిస్టరు స్పీకరు —మినిష్టరుగారు వున్నప్పుడు కూడ ఇవ్వవచ్చు తప్పు లేదు. When he is entitled to reply to a question, whether the Minister is there or not, he can reply. He is enabled by the Act. He is also replying on behalf of the Minister.

Sri P. Subbaiah :—When the Minister is there, 'on behalf of' does not arise. When the Minister is absent, 'on behalf of' will arise. If the minister gives, the answer will be comprehensive.

మిస్టరు స్పీకర్ :—ఆన్ బిహాఫ్ అని చెప్పవలసిన అవసరం లేదు.

Sri P. Subbaiah :—If the minister gives an answer, the answer will be comprehensive.

శ్రీ యం. బాగారెడ్డి :—పార్లమెంటులో సాంప్రాదాయం యిదే విధంగా వుంది.

మిస్టర్ స్పీకర్:—పార్లమెంటులో గాని, ఇంగ్లాండు పార్లమెంటులో కూడ Even while the Minister for Foreign Affairs was present the under secretary replies. There is no ban.

శ్రీ పి. సుబ్బయ్య:— నోటీసు వుండాలి గదా.

మిస్టరు స్పీకరు:— ఆయన చెప్పటమే నోటీసు పార్లమెంటరీ సెక్రెటరీ వచ్చిందే అందుకు.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—ఆయన జవాబు యిచ్చినందుకు నాకు అభ్యంతరం లేదు. ఆయనకు తర్ఫీదు యివ్వడము మంచిదే. ఇంతవరకు ఒక ప్రశ్న వేశాను. పార్లమెంటరీ సెక్రటరీ ఏ బాధ్యతలు, విధులు ఎమిటి? దానికి జవాబు రాలేదు పార్లమెంటరి ఏ సెక్రటరీరకంగా యీ సభకు బాధ్యుడు ? అనేది తెలియాలి. అటువంటివి ఎవి మాకు తెలియకుండా ఎవరో వచ్చి ఏదో చెబితే మేము ఒప్పుకోము. పార్లమెంటరీ సెక్రటకి బాధ్యతలు ఏమిటో తెలియాలి. దానిమీద ప్రశ్న వేస్తే మీరు ఎలా చేయలేదు. వాయిదా వేశాను. ఇప్పటి వరకు శాసనసభకు తెలియకుండా వుంది.

Mr. Speaker:— So long as they are appointed as Parliamentary Secretaries, I cannot say you are not the Parliamentary Secretary.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— వారి బాధ్యతలు ఏమిటో మాకు తెలియాలి.

Mr. Speaker:— You put a separate question or bring in a motion.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— మేము మీకు యిచ్చాము. క్రిందటిసారి అసెంబ్లీలో ఉపన్యాసములో కూడ చెప్పాను. 329 క్రింద మోషను లేవ్ చేసాను. ఈ రెండు చేసినప్పటికి రాలేదు.

Mr. Speaker:— You did not pursue the matter. Why not have you pursued the matter ?

శ్రీ బి. శ్రీరామమూర్తి:— వారి బాధ్యతలు మీకు తెలుసా? మీకు ఏమైనా తెలియపరిచారా ?

మిష్టరు స్పీకరు: — పార్లమెంటరీ సెక్రటరీ బాధ్యతలు చెప్పవలసిన అవసరం లేదు. తెలుసు స్పీకరుకు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— మీకు చెప్పవలసిన అవసరం లేదు, మాకు తెలియపరచవలసిన అవసరం లేదు

మిష్టరు స్పీకరు:— నాకు చెప్పవలసిన అవసరం ఏమి వుంది. నాకు తెలుసు మీకు తెలియదేమో.

శ్రీ బి. శ్రీరామమూర్తి:— తెలుసు, మీరు ఎలా పుస్తకాలలో చదివారో నేను అలాగే చదివాను. కాని ఎప్పుడైతే పార్లమెంటరీ సెక్రటరీని పెట్టారో ....

మిస్టర్ స్పీకర్ :— శ్రీరామమూర్తిగారు మీరు ఉద్రేకములో మాట్లాడుతున్నారు. మీకు తెలియదు నాకు తెలియదు అంటే Why do you presume that I do not know ? He is being given training.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— పార్లమెంటరీ సెక్రటరీ జవాబు చెబితే నాకు అభ్యంతరంలేదు. ఆయనకు ట్రేనింగు యిస్తే సంతోషమే. కాని ఒక అబ్జక్షన్ వచ్చిన తరువాత దాని గురించి అసెంబ్లీలో రేజ్ చేస్తే పాసాఫ్ చేయరు. అసెంబ్లీలో వారి తాలూకు విధులను తెలియపర్చాలి. అలా చేయలేదు. అది సరైనదికాదు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, పేజి 2లో రూలుచాలా స్పష్టంగావుంది. "Minister means a Member of the Council of Minister, a Minister of State, Deputy Minister or a Parliamentary Secretary" ఆయనకు అడ్మినిస్ట్రేషనులో అధికారము యిచ్చామా లేదా అనేది వేరే మాట. అసెంబ్లీలో సంపూర్ణంగా వుంది. డిఫినెషను వుంది. రూలులో వుంది. కాబట్టి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు అంత తీవ్రమైన బాధ, ఆందోళన పడవలసిన అగత్యం ఏమీ కనబడడం లేదు.

Mr. Speaker .— It includes also Parliamentry Secretary అన్నప్పుడు మినిస్టర్లకు ఏమి బాధ్యతలున్నాయో అవే వున్నాయనుకోవాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— మీరు అసెంబ్లీలో సభ్యుల హక్కులను కూడ రక్షించాలి. లేకపోతే కష్టం.

మిస్టర్ స్పీకర్ :— నేను ఏమి రక్షించలేదు ? రూల్సులో డెఫినెషనులో వుంది. మీరు చదువుకోకుండా నన్ను అడిగితేఎట్లా ? పార్లమెంటరీ సెక్రటరీల గురించి.

శ్రీ బి శ్రీరామమూర్తి :— మాకు అసెంబ్లీలో తెలియపరచవలసి అవసరం వుంది అని స్పెసిఫిక్‌గా మోషను తీసుకువస్తే యింతవరకు జవాబు రాలేదనే పరిస్థితిని మీ దృష్టికి తెస్తున్నాను. అతను జవాబు చెప్పడములో నాకు

అభ్యంతరం లేదు. I welcome his reply. ఆయనవద్ద నుండి వ స్తే ఏమి యీాయనదవద్ద నుండి వ సే ఏమి ?

మిస్టరు స్పీకరు :—ఎవరివద్ద నుండి వచ్చినా ప్రభుత్వం వద్ద నుండి వచ్చినట్లే గద.

11.30 a. m శ్రీ బి. శ్రీరామమూర్తి :— పార్లమెంటరీ సెక్రటరీలను ఎపాయింట్ చేయడానికి ముఖ్యమంత్రిగారికి హక్కు వుంది. కాని పార్లమెంటరీ సెక్రటరీ బాధ్యతలు, విధులు ఏమిటో, అసెంబ్లీకి వారు ఏ రకంగా జవాబుదారియో ఇవాళ గాకపోయినా రేపు అయినా తెలియ పరచడానికి అవకాశం ఇవ్వాలి.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి—:ఈ రూలుఉండగా వేరుగాచెప్పవలసిన అవసరము లేదు. ఆ వివరాలు ఈ రూలులో ఉన్నాయి. అసెంబ్లిలో కాని కౌన్సిలులో కాని ఈ రూలు ఉ ది. అసెంబ్లీలో కాని కౌన్సిలులోకాని చర్చల వ్యవహారంలో కాని బిల్సు వ్యవహారాలలో కాని మోషన్సు వ్యవహారంలో కాని - ఏ వ్యవహారములో అయినా మ త్రి హోదాలో ఆ బాధ్యతలన్ని నిర్వహిస్తారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—వారు అసెంబ్లీకి కాని అడ్మినిస్ట్రేషనుకు కాని ఏవిధంగా బాధ్యులని అడిగాను.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —ప్రస్తుతం వారు అడ్మినిస్ట్రేషన్ లో పాల్గొనడము లేదు. వారు అడ్మినిస్ట్రేషనులో పాల్గొనడానికి ఒకముందు ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుంటే ఆ విషయం హౌసుకు తప్పకుండా తెలియజేస్తాను

శ్రీ ఎమ్. ఓంకార్ :—పార్లమెంటు సెక్రటరీల బాధ్యతలేమిటో ఎనౌన్సు చేస్తారా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:—ఎనౌన్సు చేయడం జరిగింది. మీకు తెలియక పోవచ్చు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అసెంబ్లీలో ఎక్కడ జరిగింది?

Dr. M. Chenna Reddy:—For further comforting the Hon'ble Members, I am prepared to place it on the Table of the House.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి.—వారికి ఇచ్చినది 5 వేల ఎకరాలు అనడము నిజం కాదని అన్నారు. 1985.68 ఎకరాలు అన్నారు. అది ఎక్కడ ఉందో తెలిసిందా? లొకేట్ అయిందా దానిని స్వాధీనం చేసుకునేదానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? ప్రస్తుతం దానిని ఎవరు అనుభవిస్తున్నారు? ప్రస్తుతం అది ఎవరి స్వాధీనంలో ఉంది?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—ఎవరి స్వాధీనంలో ఉన్నది - ఆ వివరాలన్నీ ఉన్నాయి. ఆ వివరాలు చదివి వినిపించడానికి 15 నిమిషాలు పడుతుంది. కావాలంటే చదివి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకరు:—ఆ ఇన్ఫర్మేషను టేబులు మీద పెట్టండి.

శ్రీ ఎస్. బాగా రెడ్డి:—అలాగే టేబులుమీద పెడతాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఒక మంత్రి జవాబు చెప్పడము, మరొక మంత్రి అనుబంధ ప్రశ్నలకు జవాబు చెప్పడం బాగుండలేదు. వీటికి కూడా పార్లమెంటరీ సెక్రటరీ చేతే జవాబు చెప్పించండి.

శ్రీ ఎమ్. బాగా రెడ్డి:—పార్లమెంటులో కూడా ఇదే ప్రొసీజరు ఉంది.

డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డి:—అధ్యక్షా, నాకు తెలుసు. పార్లమెంట్‌లో డిప్యూటీ మినిస్టరు ఆన్సరు ఇస్తాడు, అవసరమైనప్పుడు మినిస్టరు జవాబు చెబుతాడు. రిప్లయి ఎవరు ఇస్తారు అనేది కాదు. పోర్టిఫోలియోకు సంబంధం లేనివారుకూడా చెప్పవచ్చు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఆయనచేత జవాబులు చెప్పించకుండా ముఖ్యమంత్రిగారే చెబితే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:—మీరు అడిగిన ప్రశ్నకు సమాధానమే కదా మీకు కావలసినది. ఎవరు చెబితేనేమి.

## Acquisition of land in Osmania University Area for Construction of Ayurvedic College

19—

* 5 (U) Q.– Sri V. Sivaramakrishna Rao :— Will the Minister for Technical Education be pleased to state :

(a) whether it is a fact that ten acres of land is aquired in Osmania Universtty area for construction of Ayurvedic College, Hospital and hostels ; and

(b) if so, when it will be constructed ?

సాంకేతిక విద్యా శాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి) :- ఎ. లేదండి.

బి. ఉత్పన్నం కాదు.

శ్రీ వి. శివరామకృష్ణరావు (బద్వేల్):— మంత్రిగారు లేదంటున్నారు, కొంత స్థలం కేటాయించడం జరిగిందని, త్వరలో బిల్డింగ్సు కట్టిస్తామని ప్రభుత్వం అక్కడనుండి వచ్చినటువంటి విద్యార్థులకు వాగ్దానం చేసినట్లు తెలిసింది. దీనిని గురించి మంత్రిగారు వివరంగా చెబుతారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :— ఉస్మానియా యూనివర్శిటీ సిండికేటు వారు ఉస్మానియా యూనివర్శిటీ దగ్గర 10 ఎకరాల భూమి హోమియోపతి కాలేజి, హాస్పిటలు కట్టుకొనడానికి ఇస్తామని అన్నారు. దానికి ప్రయివేటు పార్టి వారు తగాదా పెట్టడం వల్ల ఉస్మానియా యూనివర్శిటీ లైబ్రరీ వెనుక 15 ఎకరాలు ఇస్తామని సూచించారు. అది డిపార్టుమెంటువారు చూసారు. దానిని ఇంకా పూర్తిగా తీసుకొనడం కాలేదు. అందుచేత ఉత్పన్నం కాదని చెప్పాను. తీసుకున్న తరువాత బిల్డింగ్సు గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri S. Jaipal Reddy. – Point of Order. The answers of the Minister are self-contradictory. The spirit of the question must be taken into consideration by Minister when he answers it. If the Minister begins to reply very technically...

మొన్న పేపర్లో వచ్చింది-యూనివర్శిటీ 10 ఎకరాలు ఇస్తుందని.

మిస్టర్ స్పీకరు :— అది నిజం కాదని అంటున్నారు కదా.

శ్రీ టి. హయగ్రీవాచారి:— అధ్యక్షా, ఒకసారి ప్రశ్నలోని ఏ భాగం చూస్తే తెలుస్తుంది. 10 ఎకరాల భూమి సేకరింపబడిన విషయం వాస్తవమేనా అని అడిగారు. దానిలో లేదని సమాధానం చెప్పాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— సేకరించే ప్రతిపాదన ఉంది అని చెప్పవచ్చు కదా ఇంత టెక్నికల్ గా సమాధానాలు ఇవ్వడంలో అర్థం లేదు వారు టెక్నికల్ ఎడ్యుకేషను మినిస్టర అనుకుంటాను.

Mr. Speaker : – But you are also too technical.

Sri S. Jaipal Reddy – The Member does not know exactly. The Member gets some information and puts a question.

Mr. Speaker : – The Member must get proper and exact information before he puts a question.

Sri S. Jaipal Reddy : – When the Minister himself could not get correct information. how can we get Sir?

Mr. Speaker : – You are expected to know full information before you put a question.

Sri S. Jaipal Reddy : – You are putting the cart before the horse.

మిస్టర్ స్పీకరు:—ఇన్ఫర్మేషను అంటే గవర్నమెంటు సైడు నుంచి వచ్చింది కావాలి కదా?

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, తమరు సరైన సమాధానము వచ్చేట్లు చూడాలి.

Mr. Speaker:—I am with you Sir to get all the answers.

Sri S. Jaipal Reddy;—The Minister's answer is that there is a proposal to acquire 10 acres of land—in fact, the proposal is under way—If so, what is the budgetary provision for construction of buildings; what is the budgetary provision thought of and what are the details?

శ్రీ టి. హయగ్రీవాచారి:—అధ్యక్షా, గౌరవసభ్యులకు ఆ వివరాలు చెబుతాను. ఆయుర్వేదిక్ కాలేజీ, హాస్పిటల్, హాస్టల్సుకొరకు, 10 ఎకరాలు ఉస్మానియా యూనివర్శిటీవారు ఇస్తామనడం జరిగింది. దానికి ప్రయివేటు

పార్టీ వారు తగాదా పెట్టడ వల్ల ఇంకొక స్థలము సూచించారు. అది డిపార్టుమెంటు వారు పోయి చూసారు. ఉస్మానియా యూనివర్శిటీ లైబ్రరీ వెనుక 15 ఎకరాలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు దానికి కావలసిన ఫార్మాలిటీసు అన్నీ పూర్తి కావాలి. ఆయుర్వేదిక్ కాలేజీ, హాస్పిటల్, 2 యునాని హాస్పిటల్సు, 2 కాలేజీలు — గుడివాడలో హాస్పిటల్ కట్టడానికి, వరంగల్‌లో ఒకటి, విజయవాడలో ఒకటి— మొత్తం 3 లక్షల 70 వేల రూ.లు అవుతుంది. వరంగల్‌లో కాని విజయవాడలో కాని స్థల సేకరణ పూర్తి కాలేదు. అనేక స్థలాలు చూస్తున్నారు. ఉన్న స్థలాలు కొద్దిగా ఉన్నాయి. అది పూర్తి అయిన తరువాత ఫేజ్ వైజ్ ప్రోగ్రాం తీసుకుందామని ప్రభుత్వం అనుకుంటున్నది. ఆ విషయాన్నే నేను ప్రెస్‌లో చెప్పాను. కొత్త విషయం ఏమీ కాదు దానిని తీసుకోవాలనే ఉద్దేశ్యం ఉన్నది. అది మెల్లిగా పని ప్రారంభిస్తాము.

Improvements To The Ayurvedic Schools, Colleges And Hospitals 11-40 a.m.

20—

*6-(S) Q.—Sri S. Alwar Das:—Will the Minister for Technical Education be pleased to state:

the steps taken by the Government to improve the deplorable conditions in Ayurvedic Schools, Colleges and Hospitals and to provide urgently needed facilities as demanded by Ayurvedic Session Committee, Andhra Pradesh, Hyderabad who have submitted a memorandum to the Government.

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆయుర్వేద పాఠశాలల, కళాశాలల పరిస్థితులు అభివృద్ధిపరచడానికి ఆయుర్వేద కార్యనిర్వాహక సంఘం (ఏక్షన్ కమిటీ) సమర్పించిన అనేక కోర్కెలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి. పోయినసారి ఏకన్ కమిటీ వారు ఒక మెమోరాండం ఇచ్చారు. అప్పుడు మంత్రిగా ఉన్న మదన్ మోహన్‌గారు అసెంబ్లీలో ఒక ప్రకటన చేశారు ఆ ప్రకటనలోని అనేక భాగాలు పరిశీలనలో ఉన్నాయి. ఆ కమిటీని కోర్కెపెట్టి వాటి అన్నిటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్టణం-1) :—ఏక్షను కమిటీవారు మెమోరాండంలో చాలా విషయాలు తమకు మనవి చేశారు అన్నిటి మీద సమగ్రమైన జవాబు రాలేదు. బిల్డింగ్సు లేవు. రిసర్చి వసతులు లేవు. స్టాఫు లేదు. ట్రయినింగ్‌కు బెడ్ స్ట్రెంత్ లేదు. చదువుకోడానికి ప్రాంతీయ భాషలో పుస్తకాలు లేవు. హెర్బేరియం ఎవరికో ట్రాన్సఫరు చేశారు. ఆ కొత్తది కూడా ఏమీ పనికి రాదు అని మనవిచేశారు. ఈ విషయాలన్నిటి మీద తమరు సమగ్రంగా జవాబు చెప్పివుంటే బాగుండేది. ఆయుర్వేద వైద్యం చూస్తున్న ఈ మంత్రి గారిని ఆరోగ్య శాఖామాత్యులు అనలేదు. ఆయుర్వేదం అనారోగ్యమని ప్రభుత్వ అభిప్రాయమా? ఆయుర్వేదం కూడా వైద్యమే. అది కూడా వైద్యశాఖలో ఉండాలి. సాంకేతిక విద్యాశాఖ క్రింద ఉండడంవల్ల వారు సరిగ్గా చూడలేక పోతున్నారు. సరైన సదుపాయాలు చేయలేక పోతున్నారు. ప్రధాన మంత్రి

గారు అందరిని వాడమని సలహా యిస్తున్న యూరిన్ థెరపీ గురించి రిసర్చి చేయ డానికి ఏమన్నా ఏన్నాహాలు చేస్తున్నారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఏక్షన్ కమిటీవారు 7, 8 ప్రశ్నలు అడిగారు. వాటిని పరిశీలిస్తున్నాము. రిసర్చిసెల్ ఏర్పాటు చేస్తున్నాము. పెద్ద ఫార్మసీ ఉంది. ఒక హెర్బోరియం ఏర్పాటు చేస్తున్నాము సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సు కూడా వస్తున్నాయి. దాని క్రింద ఈ రిసర్చి తీసుకుంటాము.

## Starting of a Medical University

21—

*4-(C) Q.—Sri Nallapareddi Sreenivasul Reddy:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there is any proposal to start a Medical University in the state:

(b) if so, when the Proposal will materialise?

శ్రీ ఎ. మదన్ మోహన్ (ఆరోగ్య వైద్య శాఖల మంత్రి):—

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి):— మదన్ మోహన్‌గారు టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగా ఉన్నప్పుడు టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రారంభించారు. ఇప్పుడు వైద్యశాఖ మంత్రిగా ఉన్నారు కాబట్టి ఆ ప్రతిపాదన ఏదన్నా తీసుకువచ్చి చేస్తే బాగుంటుంది కదా? ఆలోచిస్తారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— లేదండి, అటువంటి ఆలోచన ఏమీ లేదు

శ్రీ పాలడుగు వెంకట్రావ్ :—మంత్రిగారి స్టేటుమెంట్ వచ్చింది ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఇక్కడ ఆంధ్రలో పెడతామని యూని వర్సిటీ కాకపోతే అట్లాంటి దాని గురించి ఆలోచన ఏమన్నా ఉన్నదా? అది కూడా ఒక పెద్ద సంస్థ.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— అది వేరే ప్రశ్న.

శ్రీ ఎ ఈశ్వర రెడ్డి:— పాశ్చాత్య దేశాలలో ఈ స్పెషలైజ్డు స్కూల్సు అని పెట్టుకుంటున్నారు. మెడికల్ యూనివర్సిటీ స్థాపించేందుకు మంత్రిగారు ప్రయత్నం చేస్తారా? ఐ.ఎమ్.ఎస్. కోర్సు ఉంది అటువంటి ఏమన్నా ప్రతిపాదన చేసే ఆలోచన ఉన్నదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— అది వేరే ప్రశ్న.

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్ :— మెడికల్ యూనివర్సిటీ పెట్టమని చెప్పే కారణం ఏమంటే యూనివర్సిటీ ఆఫ్ స్టాండర్డ్సు లేవని. మంత్రిగారి అభిప్రాయం అది అవసరం లేదనా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— కాదండి. ఇంతకుముందు గతంలో 3, 4 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రీ ప్రభుత్వం ఎప్పుడైతె ఆలోచిస్తుందనో యు.జి.సి. వారు దానిని వ్యతిరేకించారు.

## Upgrading of Vizag Municipality Into Corporation

22—

*25 Q,-Sri Bhattam Srirama Murthy:—Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether the Government propose to upgrade Vizag Municipality in to a Corporation:

(b) if so, when; and

(c) whether the Government propose to constitute a Trust Board for Vizag Town Planning Trust and if so when?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు) :—

ఎ. అవునండి.

బి. మన రాష్ట్రంలోని పెద్ద మునిసిపాలిటీలకు మునిసిపల్ కార్పొరేషనును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి వీలుకల్పించే నిమిత్తం ఒక ప్రత్యేక శాసనాన్ని చేసే విషయం పరిశీలనలో ఉన్నది. ఈ శాసనం చేసిన పిమ్మట విశాఖపట్టణం మునిసిపాలటీని కార్పొరేషనుగా మార్చేందుకు చర్యతీసుకోబడుతుంది.

సి. 4–8–1977 వ తేదీ మిస్ నెం. 485 మునిసిపల్ పరిపాలన శాఖ జి.ఓ. ద్వారా ప్రభుత్వం ఒక టౌవును ప్లానింగు ట్రస్టును ఏర్పాటు చేసింది. ఇందులో 12 మంది సభ్యులు ఉన్నారు. ట్రస్టు కార్యకలాపాలను ఈ సభ్యులు నిర్వహిస్తారు. ఇతర ట్రస్టుబోర్డును ఏర్పాటుచేసే ప్రభుత్వ ప్రతిపాదనలులేవు. అయితే ప్రభుత్వం 9–11–1977 వ తేదీ మిస్ నెం. 694 మునిసిపల్ పరిపాలన శాఖ జి. ఓ లో 1978, ఆంధ్రప్రదేశ్ పట్టణం ప్రాంతాల (అభివృద్ధి) చట్టం 2 (ఓ), 3 (ఐ) విభాగం క్రింద విశాఖపట్టణానికి అభివృద్ధి ప్రాంతాన్ని ప్రకటించింది. 17–6–1978 తేదీ మిస్. నెం. 482 మునిసిపల్ పరిపాలన జి. ఓ. లో విశాఖపట్టణం అభివృద్ధి ప్రాంతానికి ఒక పట్టణ అభివృద్ధి సంస్థ నెలకొల్పబడింది. ఇది 17–6–78 నుండి ఆ పని చేస్తున్నది. విశాఖపట్టణం టవున్ ప్లానింగు ట్రస్టు 17–6–78 నుండి రద్దు చేయబడినది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇతర మండలులు ఏర్పాటుచేసే ఉద్దేశ్యం లేదన్నారు. ఈ మధ్య అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వేశారు. సంతోషం. ఎప్పుడు కార్పొరేషన్ చేసే ఆలోచన ఉన్నది ? ఎంత టైము పడుతుంది ? డ్రాఫ్ట్ లెజిస్లేషన్ తయారు చేస్తున్నారా ?

శ్రీ వడ్డే నాగేశ్వరరావు :— విశాఖపట్టణం మునిసిపాలిటి ఆర్థిక పరిస్థితి పరిశీలించి ఒక నివేదిక తయారు చేయమని మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డైరక్టరుకు

ఆదేశాలు ఇచ్చాము. అది వచ్చిన తరువాత కార్పొరేషన్ చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— విశాఖపట్టణమును అభివృద్ధి చేయడం కోసం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. అందులో 12 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. అందులో కొత్తగా సభ్యులను నియమించారా ? వారి పేర్లు ఏమిటి ? విశాఖపట్టణం పట్టణ శాసనసభ్యులను అందులో చేర్చాలనే ప్రయత్నం ఏమన్నా ఉందా ? చేర్చకపోతే దానికి గల కారణాలు ఏమిటి ?

శ్రీ వడ్డే నాగేశ్వరరావు :— అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని 10 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, ఎమ్. పి. అధ్యక్షులుగా, శ్రీ వేదాంతం, ఐ. ఎ. ఎస్. ఉపాధ్యక్షులుగా శ్రీ గుడివాడ అప్పన్న, ఎమ్. ఎల్. ఎ. శ్రీ కె. గోవిందరావు, ఎమ్. ఎల్. ఎ. లక్ష్మణపాత్రుడు, ఎమ్. ఎల్. సి. సుంకర అళ్వారుదాసు, ఎమ్. ఎల్. ఎ. దాట్ల జగన్నాథ రాజు, ఎమ్. ఎల్. ఎ. విశాఖపట్టణం మునిసిపల్ కమిషనర్ గారు టౌన్ ప్లానింగ్ డైరక్టరుగారు, ఆర్థిక ప్రణాళికా శాఖ ప్రభుత్వ ఉప కార్యదర్శిగారు ఉన్నారు. ఈ కమిటీలో ఇంకా 5 గురిని వేసుకునే అవకాశం ఉంది. తరువాత ఆలోచించి ఈ 5గురిని వేస్తాము. ఆ కమిటీ కూడా 17-6-78న కాన్‌స్టిట్యూట్ చేశారు.

11-50 a.m. శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— విశాఖపట్టణం అభివృద్ధికోసం ఏర్పాటు చేసిన సంస్థ ఇది. విశాఖపట్టణం నగరంలో ఇద్దరు శాసనసభ్యులు ఉన్నారు. నగర అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చేయాలన్నా శాసనసభ్యుల సూచనలు, సహకారం ప్రభుత్వం తప్పకుండా తీసుకోవాలి; ఇది విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అని చెప్పి జిల్లాలో ఉన్న మిగతా అందరు సభ్యులను ఇందులో వేసి, కేవలం అక్కడ పట్టణంలో ఉన్న శాసనసభ్యుడు ప్రతిపక్షానికి చెందిన వాడు కాబట్టి ఆ సభ్యుణ్ని మినహాయించడం ప్రభుత్వం పక్షపాత దృష్టితో వ్యవహరించడం కాదా ? అని మంత్రిగారిని సమాధానం అడుగుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :—అది ఏమీ కాదండి. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి సంబంధించినంతవరకు ముగ్గురు ఎమ్. ఎల్. ఏ. లను వేశాము. అందరినీ వేసే అవకాశం లేదు కనుక....

మిస్టర్ స్పీకర్ :—వారు అడిగేది ఒకరిని వేసి మరొకరిని ఎందుకు వేయలేదని ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—అందరిని వేయడానికి అవకాశం లేకపోయింది.

Sri S. Jaipal Reddy :—Why the local M.L.As. could not be taken into the Urban Development Authority ? Especially when you have taken the M.L.As. from the Treasury benches, why have you excluded the Opposition M.L.As ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—అందరినీ వేయడానికి అవకాశం లేక.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—బైటవారిని ఎందుకు వేశారు ?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ప్రభుత్వము ఇటువంటి సంస్థలకు సభ్యులను నియమించేటప్పుడు ప్రతిపక్ష సభ్యులను వీటిలో చేర్చకూడదని ఏమయినా నిర్ణయము తీసుకుందా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ప్రభుత్వము విశాఖపట్టణానికి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ నియామకం గురించి చాలాసార్లు వాయిదా వేస్తూ వచ్చింది. ఇప్పుడు అది నియమించడం జరిగింది. ఇది చాలా సంతోషించవలసిన విషయము. అయితే ఇది ఎక్కువ డెవలప్‌మెంటుకు సంబంధించిన కనుక అన్ని పార్టీలవారిని కలుపుకొని పోవాలి. ఇందులో విచక్షత చూపరాదు. పార్టీ సభ్యులనే కాకుండా ఇతర సభ్యులకు కూడా ఇందులో ప్రాతినిధ్యము కల్పించి రీకానిస్టిట్యూట్ చేయడానికి, ఇప్పుడు ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి అందరి సహాయం తీసుకోడానికి ఏమయినా ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారా ?

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఆలోచన చేస్తాము, అధ్యక్షా.

శ్రీ యం. ఓంకార్ :—రాష్ట్రములో ఎన్ని అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలు ఉన్నాయి.

Mr. Speaker :—This is not a relvant question. దేశంలో ఎన్ని ఉన్నాయన్న ప్రశ్న ఏమిటండి ?

శ్రీ యం. ఓంకార్ :— నేను అలాగ అడగ లేదండి. రాష్ట్రంలో ఎన్ని వున్నాయో తెలిస్తే ఎక్కడైనా పొలిటికల్ డిస్క్రిమినేషన్ జరిగిందేమో తెలుసుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : —సభ్యుల పేర్లు వారు చెప్పారు.

శ్రీ యం. ఓంకార్ :—ఇందులో పొలిటికల్ డిస్క్రిమినేషను జరిగిందని వేరే చెప్పవలసిన అవసరం లేదు. విశాఖపట్టణం టౌను ప్లానింగు ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదా, అయితే ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అని అడిగిన ప్రశ్నకు టౌను ప్లానింగు ట్రస్టును ఏర్పాటు చేసిందని చెప్పడం జరిగింది. ఈ సందర్భంలోనే కాకుండా ప్రతి చోటా అక్కడి యమ్. ఎల్. ఏ లను మినహాయించి ఇతర ప్రాంతాల ఎమ్. ఎల్. ఏ లను నియమించడం అన్నది తప్పనిసరిగా జరుగుతోంది

మిస్టర్ స్పీకర్ :—ఇది విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి సంబంధించినది. కొన్ని పట్టణాలకు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలు ఉంటాయి. What Mr. B. Sreerama Murthy says is that why can not you have an Opposition Member who is also an elected Member, in the Urban Development Authority. Why cannot he be included in the Urban Development Authority?

శ్రీ వి. నాగేశ్వరరావు :—ఈ విషయం ఆలోచిస్తామని చెప్పాను కదా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :— ఆలోచించి చేస్తారండి. వారు కాబినెట్ లో ఆలోచించాలి కదా.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈ విషయంలో ఎస్యూరెన్సు కావాలి.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఇందాక గౌరవసభ్యులు ఆలోచిస్తారా అని అడిగినప్పుడు ఆలోచిస్తామని చెప్పాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మేము ఇందాక అడిగినది విశాఖపట్టణానికి ఇద్దరు యమ్. ఎల్. ఏలు ఉంటే ఒక్కరిని మాత్రమే సభ్యునిగా వేసి ప్రతిపక్షసభ్యుని మినహాయించడం జరిగింది. నేను విశాఖపట్టణానికి సంబంధించిన వాడిని కాదు.

Mr. Speaker :—You are connected with the whole of Andhra Pradesh,

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈ అర్బన్ డెవలప్ మెంటు అథారిటీకి సభ్యులందరు అధికారపార్టీకే చెందాలన్నటువంటిది ఏమయినా ఉందా ? ప్రభుత్వము ఇతర ఎమ్. ఎల్. ఏ లను వేసినప్పుడు లోకల్ గా ఉన్న ఇంకొక ఎమ్. ఎల్. ఎను ఎందుకు చేర్చలేదు ?

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఈ అర్బన్ డెవలప్ మెంటు అథారిటి విశాఖపట్టణానికి, చుట్టుప్రక్కల ఉన్న 150 గ్రామాలకు సంబంధించినది, ఇందులో ఒకరిని చేర్చి ఇంకొకరిని చేర్చకపోవడం అన్న ప్రశ్న లేదు. కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులను కూడా చేర్చడం జరిగింది. అంతేకాని వేరే ఉద్దేశముతో చేర్చకపోవడం జరగలేదు. ఇంకా అయిదు ఖాళీలు ఉన్నాయి. తప్పకుండా ఆలోచించి ఈ అయిదుగురు సభ్యులను నియమిస్తామని తమద్వారా మనవి చేస్తున్నాను.

## Enhancement of Premia By The State Life Insurance Department

23—

*94Q,-Sri B. Niranjana Rao:—Will the Minister for Finance Power be pleased to state;

(a) whether it is a fact that the Finance Departmeut has recently issued a G.O. to enhance the State Life Insurance amount to all the employees otherwise their increments should not be sanctioned and drawn;

(b) whether it is not arbitrary because it does not cover risk and there is no either interest or bonus on the amounts collected under the said G.O.;

(c) whether it is a fact that the said O.O. is improper and more defective in practical purposes:

(d) if so, whether the said G.O. will be scrapped;

(e) if not, the reasons therefor:

(f) the benefits to be extended under the said G.O. to the employees;

(g) whether the Accounts Slips will be issued to the employees on the analogy of G.P.F. as recommended by the Estimates Committee: and

(h) if not, the reasons therefor?

ఆర్థికశాఖామంత్రి (శ్రీ జి. రాజారాం) :—(ఎ) లేదండి. 12-00 noon

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఎఫ్) ఈ ప్రశ్నకు తావు లేదు.

(జి) ప్రభుత్వం కూడా వీటిని జారీచేయాలని ఉద్దేశిస్తున్నది. కాని ఇంత వరకూ అది సాధ్యం కాలేదు.

(హెచ్) డ్రాయింగు అధికారులందరి వద్ద నుంచి ప్రీమియము తగ్గింపుల నెలసరి షెడ్యూళ్లు సక్రమంగా అందడం లేదు కనుక ఆ స్లిప్పులు జారీచేయడానికి సాధ్యం కాలేదు. పాలసిదార్లకు ఆ స్లిప్పులు జారీ చేయాలన్న ప్రభుత్వసంకల్పాన్ని అమలు పరచడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఒక టైము లిమిట్ పెట్టి అది పూర్తి చేయిస్తారా ?

శ్రీ జి. రాజారాం :—ఒక పరిమితమైన సమయంలో పూర్తి చేయాలనే వుద్దేశంతో ప్రయత్నిస్తున్నామని నేను మనవి చేశాను.

## Losses Sustained By Poultry Farms in Krishna And Guntur Districts Due To Cyclone

24—

* 413 Q.—Sri Vadde Sobhanadreswara Rao:—Will the Minister for Animal Husbandry be pleased to state:

(a) the number of poultry farms that have sustained losses during the 16th November, 1977 cyclone in Krishna and Guntur districts;

(b) the amount of losses incurred by them; and

(c) the steps taken by the Government to help them financially to enable them to run their farms.

The Minister for Animal Husbandry (Sri B. Ramdev):—

(a) 231 poultry farms with about 1,79,500 birds in Krishna District and 90 Poultry farms with 42,000 birds in Guntur District were lost in the cyclone.

(b) Rs 17.95 lakhs in Krishna District and 10,00 lakhs in Guntur District.

(c) Government has extended financial relief to Small Farmers /Marginal Farmers & Agricultural Labourers under cyclone relief. 15 poultry farmers out of all the farmers that lost stock are covered under Small Farmers Development Agency pattern of assistance by providing one unit of 100 chicks at subsidised rates. So far 65 units in the Krishna and 11 units in Guntur District were distributed. Poultry units are supplied to the Small Farmers/Marginal Farmers & Agricultural Labourers who lost poultry farms and well also to the Small Farmers Marginal Farmers & Agricultural Labourers under Small Farmers Development Agency. It is proposed to supply 500 units in the cyclone affected areas in Krishna District. In Guntur District under Small Farmers Development Agency pattern so far 11 poultry units have been supplied to 11 persons under Small Farmers/Marginal Farmers and Agricultural Labourers schemes. It is proposed to supply 350 units in the District.

Misappropriation of Funds In The Construction of Gajapathinagaram Kalyana Mandapam

25—

*117 Q.—Sri K. Ramu Naidu:—Will the Minister for Planning and Endowments be pleased to state;

(a) whether it is a fact that the amount sanctioned for the construction of Gajapathinagram Kalyana Mandapam by Tirupathi Devastanam has been misappropriated and that the same has been recovered from the person who misappropriated after it is proved along with interest thereon;

(b) if so, the amount sanctioned and the date on which the same is sanctioned and recovered respectively;

(c) the amount of interest and the date on which the said interest is recovered; and

(d) whether it is a fact that no action has been taken against the persons responsible therefor, and the reasons therefor ;

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ :—వారు కళ్యాణ మంటపానికి డబ్బు యిచ్చారా అని అడిగారు. కళ్యాణమంటపానికి కాదు, అక్కడ దేవాలయం పునరుద్ధరణకు యివ్వడం జరిగింది. ఆ సమాధాన మొత్తం నేను టేబుల్‌పైన పెడతాను.

Sri S. Jaipal Reddy :—The question should be defered. Let it be placed on the table of the House. We will study it and let the question be answered later.

శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ :—గజపతినగరం కళ్యాణమంటపానికి నిధులు కేటాయించటం లేదు. అక్కడ దేవాలయం పునరుద్ధరణ కొరకు యిచ్చారు. అది కొంత దుర్వినియోగం జరిగింది. దానిపై ఎంక్వయిరీ నడుస్తున్నది. 30 తారీకు, లోపల ఆ స్టేట్‌మెంట్ అంతా టేబుల్‌పైన పెట్టడం జరుగుతుంది.

Sri S. Jaipal Reddy :—The House is not posted with the answer. Let it be lengthy, verbose or anything. Let the House be posted with the answer and later let the House deal with the answer. Let it be deferred.

మిస్టర్ స్పీకర్ :—వారు సమాధానం చెప్పారు. మిగతాది టేబుల్ పైన పెడతారు.

Sri S. Jaipal Reddy :—The House has not got the answer.

Mr. Speaker :—In the light of the answer given by the Minister, f you feel that it should be further pursued, it will be pursued.

Sri S. Jaipal Reddy:—We cannot table a separate motion. The House has not been given the answer. Therefore, let the answer be deferred. Let the answer be placed on the Table of the House so that we can put certain relevant questions.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పారు. ఇది కళ్యాణమంటపం కట్టడానికి కాదు, దేవాలయం పునరుద్ధరణకు యివ్వడం జరిగింది. అది దుర్వినియోగం అయింది, దానిపై ఎంక్వయిరీ జరుగుతున్నది. ఆ స్టేట్‌మెంట్ మొత్తం టేబుల్ పైన పెడతామన్నారు.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—వారు టేబుల్‌పై పెట్టిన తరువాత అనుబంధ ప్రశ్నలు వెయ్యడానికి మాకు అవకాశం వుండాలి.

శ్రీ వి. వెంకటనారాయణ:—వారిని వేరే ప్రశ్న వెయ్యమని చెప్పడం నాకు యిష్టం లేదు. నేను మొత్తం స్టేట్‌మెంట్ 30 తారీకు లోపల యిస్తాను.

Mr. Speaker:—If you want really an answer in the spirit of the question it will be placed on the Table of the House.

Sri S. Jaipalreddy;—Certain questions have to be put.

Mr. Speaker:—Nothing precludes you from putting.

Sri S. Jaipal Reddy:—That will come in the next session.

Mr. Speaker—;As a matter of fact, misappropriations can not be settled within 10 days or two months.

Fixation of Pay To The Staff of Sri C.R.R. College, Eluru

26—

*4 (U)Q.-Sarvasri Sultan Salahuddin Owaisi, Poola Subbaiah and S. Jaipal Reddy)— Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Pay fixation statement of the staff of Sri C,R.R. College, Eluru (West Godavari district) is pending with the Director of Higher Education, Hyderabad since January, 1977;

(b) whether it is also a fact that some of the Lecturers have not derived the benefit of pay fixation and arrears of pay since 1-4-1966 due the non-approval of their pay fixations;

(c) if so, the names of these unfortunate Lecturers and the reasons for non-fixation of their pay in the U.G.C. scales as on 1-4-1966; and

(d) whether the Government will order for the immediate fixation of pay and drawal and payment of arrears of pay eversince 1-4-1966 to all such Lecturers?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రామరెడ్డి) :— ఎ) వాస్తవమేనండి. నలుగురు సిబ్బంది సభ్యుల విషయంలో మాత్రమే ఇది జరిగింది.

(బి) కాదు.

(సి) ఇది ఉత్పన్నం కాదండి.

(డి) కళాశాల సిబ్బందిలోని నలుగురు సభ్యుల విషయంలో వేతన నిర్ణయానికి సంబంధించి, 25-4-78 తేదీ నాటి ఆర్.సి. నెం. 1/ప్రత్యేక కళాశాల ఆడిటు/78 డైరెక్టరు ప్రొసీడింగులలో ఉత్తరువులు జారీ చేయబడినాయి.

శ్రీ పూల సుబ్బయ్య :—1-4-66 నుంచి వారికి వేతనాలు అందలేదు. ఇప్పుడు యీ జి.ఒ. ప్రకారంగానయినా వారికి వెంటనే వేతనాలు అందజేస్తారా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—ఈ జి. ఒ. ను ఇంప్లిమెంటు చేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) :— سید حسن صاحب نامی یک اردو کے لکچرار هیں انکی تنخواہ کا فکزیشن ۱۹۶۶ سے ابھی تک نہیں ہوا ہے اور انهیں تنخواہ بھی نہیں مل رہی ہے ۔ اس سلسلہ میں آپ کیا کررہے هیں ۔

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—ఇది 74వ సంవత్సరపు కరువుభత్యం కలిపిన స్కేల్సుకు సంబంధించినది. నాలుగవ ప్రణాళికకు సంబంధించినది కాదు, దీనికి సంబంధించిన అన్ని యిబ్బందులను తొలగించడానికి ప్రత్యేకంగా ఒక ఆర్డరు వేయడం జరిగింది — ఏప్రిల్‌లో 66 నుంచి యిప్పటివరకు వారికి జీతాలు రాక పోవడం వాస్తవమే అయితే తప్పక తక్షణం చర్య తీసుకోవడం జరుగుతుంది.

## Pension to the Teachers who Retired Prior to 1-4-1969

27—

*37 Q.—Sri Poola Subbaiah :—Will the Minister for Education be pleased to state :

(a) whether the State Government has agreed to give Rs. 45 by way of pension to the teachers retired prior to 1-4-1969; and

(b) if so, whether it is implemented?

విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి) :—

(ఎ) అంగీకరించింది.

(బి) 1-4-1961 నుండి 31-3-1973 తేదిల మధ్య పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల విషయంలో అక్కౌంటెంటు జనరలు కొన్ని అభ్యంతరాలు తెలిపి నందున దానిని అమలు జరపడం సాధ్యం కాలేదు. ఆ అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతున్నది.

శ్రీ పూల సుబ్బయ్య :—బహు కొద్దిమందికి మాత్రమే యీ రు. 45 లు చెల్లించడం జరిగింది. ఎక్కువమందికి చెల్లించ లేదు. అందువలన యీ అభ్యంతరాలను త్రోసిపుచ్చి వెంటనే అందరికి యీ రు. 45 లు చెల్లిస్తారా?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—ఈ విషయంలో వుండే యిబ్బందులనన్నింటిని సాకల్యంగా విచారించడం కొరకు 9-6-78న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను సమావేశపరచి, సంప్రదించి దీనికి సంబంధించిన లోపాలోపాలను విచారించడం జరిగింది. దీనిని ఏ విధంగా అధిగమించాలో కూడా నిర్ణయించడం జరిగింది. త్వరలోనే ఉత్తర్వులు యివ్వబడతాయని మనవిజేస్తున్నాను.

## Farm Training for Women in Chittoor District

28—

*2-(C)Q.—Sarvasri Ch. Parasuram Naidu, and Pydi Srirama Murthy :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether farm training for women is instituted in Chittoor District for 30 women and the course consist of;

(b) whether the Govrenmet will think of extending such training to all other districts and taluks on a wider scale; and

(c) whether the Government will devise schemes for using such trained personnel?

వ్యవసాయ మంత్రి (శ్రీ వై. వెంకట్రావు) :—(ఎ) అవునండి. శ్రీ కాళహస్తిలోని రైతుల శిక్షణ క్రింద వారు చిత్తూరు జిల్లాలోని స్త్రీలకు వ్యవసాయ కోర్సులలో ఏర్పాటు చేశారు. సంస్థాపరమైన, సంస్థాపరంగాని ఈ క్రింది అంశాలు వున్నాయి :

(i) హోం సైన్సు ప్రదర్శనలు, తక్కువ ఖర్చులో పౌష్టిక ఆహారం తయారి.

(ii) ఇంటిలో ఆహార ధాన్యాల నిల్వ చేసే పద్ధతులు

(iii) మెరుగు పరిచిన అంతర్ సాగు పద్ధతులు.

(iv) పండ్లు, కాయగూరలను, నిల్వచేయు విధానం, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం మొదలగునవి.

(బి) అవునండి. రాష్ట్రంలోని ఈ క్రింది జిల్లాలలో తప్ప, తక్కిన అన్ని జిల్లాలలోను వ్యవసాయ శిక్షణా కేంద్రాల ద్వారా ఇట్టి శర్ఫీదు ఇవ్వటం జరుగుతున్నది.

1. మెదకు, 2. నిజామాబాదు, 3. ఆదిలాబాదు, 4. ఖమ్మం, 5. కృష్ణా, 6. శ్రీకాకుళం, 7. కడప, 8. ప్రకాశం.

పై 8 జిల్లాలలో వ్యవసాయ శిక్షణాకంట్రోలు స్థాపించి శిక్షణను మొదలు పెట్టమన్నారు. అన్ని తాలూకాలలో ఇట్టి శిక్షణను ఇప్పట్లో తలపెట్టడం లేదు

(సి) లేదండి. శిక్షణ పొందిన వారిని వినియోగించడానికి ఎట్టి పథకాలు లేవు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస):— ప్రభుత్వం చాలా డబ్బు ఖర్చు పెట్టి యీ విధంగా స్త్రీలకు ట్రెయినింగు యిస్తున్నారు. ఈ ట్రెయినింగు తరువాత వారు మళ్ళీ యింటి వద్ద వంట తప్ప యింకో పని లేదు. అందువలన గవర్నమెంటు ఫైనాన్షియల్ ఎయిడ్ యిచ్చి వ్యవసాయాభివృద్ధికి వీరిని వుపయోగించుకోవడానికి, తద్వారా వారికి పనులు కల్పించడానికి పూనుకుంటారా? బ్యాంకులద్వారా నయినా యీ ప్రయత్నం చేస్తారా?

శ్రీ వై. వెంకట్రావు:— ఈ ట్రెయినింగు యిచ్చే వుద్దేశంతో 10 జిల్లాలలో కేంద్రప్రభుత్వం, మూడు జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వం యీ ఫార్మర్స్ ట్రెయినింగ్ సెంటర్సును ఏర్పాటు చేయడం జరిగింది అక్కడ లేడి డిమాన్‌స్ట్రేటర్స్‌ను వేసి తర్ఫీదు యివ్వడం జరిగింది. ముఖ్యంగా హోంసైన్స్. పౌష్టికాహారం, ఎలుకల బెడదను నివారించడానికి పౌల్ట్రీ, డెయిరీ మొదలయిన వాటిలో యివ్వడం జరిగింది. వారి ఆదాయం సప్లిమెంటు చేసుకోవడానికి దోహదం చేయడానికియిది వుద్దేశించినది. అంతేగాని, వారిని యితర ప్రాంతాలకు తీసికెళ్ళి పథకాన్ని విస్తరించే ఆలోచన లేదు.

## Release of Grants to the Hostels Run by Social Welfare Department in Nellore District

29—

*1.(H.)Q—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Social Welfare be pleased to state :

(a) whether any representations were submitted to the Government for release of grants to the Hostels run by the Social Welfare Department in Nellore District;

(b) the number of Hostels closed in 1977 due to non-release of grants; and

(c) if so, the action taken in this regard?

సాంఘిక ఆదివాసి సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభ రాజు :—(ఎ) నెల్లూరు ప్రభుత్వహాస్టళ్ళకు సంబంధించి పెండింగులో వున్న బిల్లులను పరిష్కరించవలసిందిగా కోరుతూ 77 అక్టోబరులో ప్రభుత్వానికి ఒక టెలిగ్రాం అందింది.

(బి) ఏవీ లేవు.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు,

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నెల్లూరు జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ నడుపుచున్న హాస్టల్స్‌కు గ్రాంటు విడుదల చేయడంలో ఆలస్యం జరగడంవలన అక్కడ హాస్టల్స్ మూసివేయడం జరుగుతున్నది. దానికి సంబంధించి విజ్ఞాపన ఏమయినా అందినదా ? అని అడిగితే టెలిగ్రాం అందినది అన్నారు. దానిపై ఏమి చర్య తీసుకున్నారు ? గ్రాంటు రిలీజ్ చేశారా ?

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు :—గ్రాంటు అప్పటికే రిలీజ్ అయింది. అక్కడ నాలుగు హాస్టెల్స్‌కు సంబంధించి మూడు వేలుమాత్రం అక్కడ సూపర్ బజార్ క్లోజ్ అయి గిరిజన కార్పొరేషన్ క్రిందకు తీసుకోవడం వలన రెండు రోజులు మాత్రం ఆలస్యం అయింది. గ్రాంట్సు వున్నాయి.

## State Forest Advisory Board

30—

*34 Q—Sri Poola Subbaiah :—Will the Minister for Forests be pleased to state :

(a) whether the State Forest Advisory Board is functioning; and

(b) if not, reasons therefor?

The Minister for Forests (Sri Nizam Vali) : —

(a) No, Sir.

(b) The term of the non-official members of the Forest

Advisory Board expired by 31-3-1974. Since, the Government had constituted Consultative Committe of Legislators for Forest Department, the Advisory Board was kept in abeyance, for that period the Consultative Committee functioned. The question of reconstitution of the Consultative Committee for Forest Department is separately under consideration of Government.

## MATTER UNDER RULE 329

### Conversion of short term loans into long term loans in Cyclone effected areas

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు తుఫానుకు, అనావృష్టి పరిస్థితులకు గురైన ఈ క్రింది జిల్లాలలో రూ. 22-26 కోట్ల స్వల్పకాలిక రుణాలను, మధ్య కాలిక రుణాలుగా మార్చినాయి :—

| | | రూ. కోట్లలో |
|---|---|---|
| తుఫానుకు గురైన జిల్లాలు : | | |
| 1. | కృష్ణా, ప్రకాశం, గుంటూరు, విజయవాడ, ఖమ్మం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, శ్రీకాకుళం. .... | 14—10 |
| 2. | అనావృష్టి పరిస్థితులకు గురైన జిల్లాలు మెదక్, వరంగల్లు, నల్గొండ, నిజామాబాదు, కరీంనగర్ .... | 8—16 |
| | మొత్తం : | 22—26 |

అంతేకాక వరంగల్లు, కృష్ణా మరియు గుంటూరు జిల్లాలలో రూ 4.98 కోట్లు 3 సంవత్సరాల మధ్య కాలిక రుణాలను 5 సంవత్సరాల మధ్య కాలిక రుణాలుగా మార్చడం జరిగింది. అంతేకాకుండా ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఇచ్చిన రూ. 1.52 కోట్ల 3 సంవత్సరాల మధ్య కాలిక రుణాలను, 5 సంవత్సరాల మధ్యకాలిక రుణాలుగా మార్చాలన్న ప్రతిపాదన కూడా రిజర్వు బ్యాంక్‌కు పంపబడింది. వారి నుండి మంజూరు ఇంకా పొందవలసి ఉంది.

వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు ఇచ్చిన దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి వాటి కాలాన్ని మార్పు చేసే పద్ధతి ఏదీ అమలులో లేదు. అయితే ప్రత్యేక సందర్భంగా తుఫానుకు గురైన ఈ క్రింది జిల్లాలలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులను ఈ ఏడాదిలో వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల రుణ వాయిదాల వసూలును వాయిదా వేయవలసిందిగా 1978, ఏప్రియల్ మూడవ వారంలో ఆదేశించడం జరిగింది :—

1. కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట తాలూకా మినహా అన్ని తాలూకాల
2. గుంటూరు జిల్లా గురజాల, మాచర్ల, వినుకొండ తాలూకాల మినహా అన్ని తాలూకాలు.

3. ప్రకాశం జిల్లాలో చీరాల, మారుటూరు, అద్దంకి — ఈ మూడు తాలూకాలు.

4. ఆ విధంగా సహకార కేంద్ర బ్యాంకుల స్థిరీకృత ఏర్పాటు క్రింద ఆ సంఘాల సభ్యులకు సహాయపడేందుకు చర్య తీసుకోబడింది. సహకార సంఘాల బకాయిలను బలవంతంగా వసూలు చేయడం లేదు. వ్యవసాయాభివృద్ధి బ్యాంకుల విషయంలో కూడా కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సభ్యులను ఇబ్బంది పడకుండా చేసేందుకు పైన తెలిపినంత మేరకు రుణాల వసూళ్లను వాయిదా వేయడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, గౌ, మంత్రిగారి స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చినవాటి అంకెలు చెప్పారు. వారు ఎన్నికోట్ల రూపాయలు ఆవిధంగా మార్చారో చెబితే యింకా స్పష్టంగా వుండేది. చాలాతక్కువ సొసైటీస్ కు సంబంధించి మార్పిడి ఆ విధంగా చేశారు. కాని, ఎక్కువ భాగము స్వల్పకాలిక రుణాలు మధ్యకాలిక రుణాలుగా మార్చడం జరగలేదు. రెండవది-నిర్బంధంగా యీ వసూళ్లు కొనసాగిస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి బ్యాంకు వారు ఆ విధంగా చేస్తున్నారు, ఇతర గ్రామీణ సేవా సహకార సంఘాల వారు చేస్తున్నారు, సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు వారు చేస్తున్నారు. స్త్రీలపై వున్న నగలు కూడా-కాళ్ళకు వున్న కడియాలూ, చెవులకున్న పోగులు అన్నీ తీసుకు పోతున్నారు. పశువులను జప్తు చేస్తున్నారు. బర్లు పట్టుకుపోతున్నారు. తిండి గింజలు: ఆయిల్ ఇంజిన్స్, కరెంటు మోటార్లు చివరకు చెంబు, తపాళాలు, నీళ్లు త్రాగే గ్లాసులు తీసుకుపోతున్నారు. చాలా చోట్ల మనుషులను పట్టుకుని కొట్టారు. ఇప్పటికైనా, ఇదివరకు శాసనసభలో యిచ్చిన హామీల ప్రకారంగా నయినా, దుర్భిక్షానికి గురైన, తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో వసూళ్ళు యీ విధంగా జరగకుండా చూడాలి, అలాగే నిర్బంధంగా వసూలు చేసారని ఏ ఆఫీసర్సుపైన కంప్లయింట్సు వచ్చాయో వాటిపై తగిన ఆక్షన్ తీసుకోవాలి. నిర్బంధంగా వసూలు చేయడం మానిపించాలి. ఈచర్యలు వెంటనే తీసుకుంటారా.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:— అధ్యక్షా, ఈ 329 నోటీసు రాగానే నేను విజయవాడకు వెళ్ళి వచ్చాను. ఓంకార్ గారు చేసిన ఆరోపణ నిజం కాదు. ఈ కన్వర్షన్స్ కు సంబంధించి సర్కారు జిల్లాలలో జరిగినవి బ్యాంకు వైజ్ గా కావాలంటే నా వద్ద డిటెయిల్స్ వున్నాయి—చెబుతాను. తుఫాను బాధిత ప్రాంతాల లోని బ్యాంకులకు సంబంధించిన వివరాలు-కృష్ణా-రు. 295 లక్షలు, ప్రకాశం-141 లక్షలు, గుంటూరు—210 లక్షలు, విజయవాడ-255 లక్షలు, ఖమ్మం—264 లక్షలు, విజయనగరం-180 లక్షలు, కాకినాడ-15 లక్షలు, శ్రీకాకుళం—40 లక్షలు, మొత్తం 1410 లక్షలు, మధ్యకాలిక రుణాలుగా మార్చడం జరిగింది. ఇంక, కరువుకు గురైన ప్రాంతాలకు సంబంధించి భోనగిర్ -రు. 48.50 లక్షలు, మెదక్-97.35 లక్షలు, వరంగల్-187.50 లక్షలు, నల్గొండ—49.50 లక్షలు,

నిజామాబాద్—80.30 లక్షలు, కరీంనగర్—353.00 లక్షలు. మొత్తం రూ. 816.15 లక్షలు యీ విధంగా చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు విజయవాడకు పోయిన సందర్భంలో అక్కడ నుంచి వారు వర్తమానం పంపగానే, వారి ఆదేశం మేరకు చట్టం లేకపోయినా-యీ బ్యాంక్సు కలెక్షన్స్ వెంటనే నిలుపుదల చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :—సహకార సంఘాలు ఇచ్చిన అప్పులనుకాని అభివృద్ధి బాంకుల ద్వారా ఇచ్చిన అప్పును కాని వసూలు చేసే సందర్భంలో రైతుల వద్ద ఉన్న ఇంజన్లను మోటార్లను సీజ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా చేస్తున్నారు. అటువంటి ఉద్యోగులపై చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—విచారణ జరిపిస్తాను. అప్పులు వసూలు చేసే సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగులను సహకార సంఘాల ఉద్యోగులను కొట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. వాటిని కూడా విచారణ చేయవలసి ఉంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—వారు చెప్పిన బాంకులలో మూర్చిన సంగతి నిరాకరించడం లేదు. కాని మొత్తం మన్యం దృష్టిలోపెట్టుకుని చూచినప్పుడు జరిగింది తక్కువ, జరుగవలసింది ఎక్కువగా ఉంది. నిర్బంధ వసూళ్లు విషయమై నేను చెప్పింది కాదన్నారు. నేను ఉదాహరణలు చెప్పగలను. వరంగల్లులో నా నియోజక వర్గంలో మాదన్నపేట, జల్లి, లక్ష్మీపురం, తమ్మంపేట నాలుగు గ్రామములలోను సూర్యాపేట తాలూకాలో తూర్పుగూడెంలోను నల్గొండ జిల్లాలోని ఊరు పేరు నాకు గుర్తులేదు కాని ఇటువంటి చోట్ల జరిగాయి.

మిస్టర్ స్పీకర్ :—మంత్రిగారి దృష్టికి తీసుకురండి.

శ్రీ ఎమ్. ఓంకార్ :—నేను లెటర్ వ్రాసాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అవి స్వల్పకాలిక రుణాలా, దీర్ఘకాలిక రుణాలా, ఏ రుణాలు ? స్వల్పకాలిక రుణాలను మార్చాలంటే రీ అణాల అనావారీ కావాలి. కన్వర్షన్ లేకపోతే వసూలు చేస్తారు. ఏదైనా ఉంటే, కంప్లైయింట్ పంపితే విచారణ చేయిస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఆరణాల పంట పండిన చోట్లలోనే కొన్ని చోట్ల జరిగాయి, కొన్ని చోట్ల జరుగ లేదు. అటువంటి విచక్షణ వద్దని నేను చెప్పింది. క్రొత్త రుణాలు ఇవ్వడంలేదు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—రుణాలు వసూలు చేయకుండా తిరిగి ఎడ్వాన్సులు ఇవ్వాలంటే కాదు. బాగా వసూలు చేస్తే తప్ప రుణాలు ఇవ్వలేము. రిజర్వు బాంకు ఒప్పుకోదు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఈ సంవత్సరం తుఫానుకు గురియైన ప్రాంతాలలోను కరువు ప్రాంతాలలోను బాగా వసూలు అతే తప్ప క్రొత్తగా ఇవ్వమంటే ఎట్లా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—తుఫాను గురియైన ప్రాంతాలలో 22 కోట్ల 16 లక్షల షార్ట్ టరం లోన్స్ కన్వర్ట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం తుఫాను వచ్చిన ప్రాంతాలలో అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బాంకు తరఫున 8 కోట్ల దీర్ఘకాలిక ఋణాలను వాయిదా వేసాము.

శ్రీ పి. సుబ్బయ్య : — వారికి తిరిగి పెట్టుబడికి ఋణాలు ఇవ్వాలని నా ఉద్దేశం.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—ఎక్కడ నిలుపుదల చేసామో అక్కడ ఖరీఫ్‌కు 100 కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో స్వల్పకాలిక ఋణాలు ఇవ్వడానికి నిర్ణయించారు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఒక ఊరికి చేసి ప్రక్క ఊరికి చేయకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—నేను వివరాలలోనికి పోలేను. ప్రతి గ్రామం విషయం చెప్పలేను. 30 వేల సంఘాలున్నాయి. అనా వారి సర్టిఫికేట్ బట్టి చేస్తారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే అనావారి సర్టిఫికేట్ పంపితే దానిని ప్రాసెస్ చేసి రిజర్వు బ్యాంకుకు పంపి వారు ఒప్పుకున్న తరువాత కన్వర్ట్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— సుందరయ్య గారిది-రూలు 74 క్రింద-

శ్రీ పి. సుబ్బయ్య:— నేను మొట్టమొదట రోజుననే పొగాకు నిల్వలు గురించి ఇచ్చాను. ఇందులో ఇంక్లూడ్ కాలేదు. తరువాత అందులో ఇంక్లూడ్ చేసినప్పటికి ప్రయోజనం లేదు

మిస్టర్ స్పీకర్ : — తమరు కూడా మాట్లాడవచ్చును కదా.

Calling attention to matters of Urgent public importance

re: Proposed strike by the work charged, N.M.R. employees and Labourers.

Sri M. Manik Rao:—The demands of A.P. Highways (Roads and Buildings) Employee's Union relate to the following issues:—

(1) Abolition of work-charged system and pensionable permanancy:

The matter is under examination.

(2) Family Benefit Fund :

The matter is under examination.

(3) Grant of D.A. merged scales on per with Regular Govt. Servants.

This was examined and rejected.

(4) Abolition of N.M.R. system :—

There is no provision in the I.D. Act that the services of N.M.R. workers should be regularised on completion of 240 days of service, and hence this issue is not being considered afresh.

(5) Filling up of vacancies of Gang Mazdoors :—

It is being done as per the requirement and as per the yard-sticas prescribed.

(6) Applicability of Gratuity instead of C.P.F.

Necessary orders have been issued in G.O. Ms. No. 66, Finance and Planning Dept., Dt. 27-2:1978 to allow the workcharged employees recruited before 16-9-1972 gratuity admissible either under Andhra Pradesh Retirement and Inval Gratuity (Non-Pensionable) Rules 1941, or the Payment of Gratuity Act, 1972 whichever is more beneficial to the employees. The employees recruited on or after 16-9-1972 shall be eligible for gratuity under the Payment of Gratuity Act, 1972. Hence the demand has been conceded by the Government.

(7) Surrender Leave :—

The matter is under examination.

(8) Extension of retirement of age from 55 to 60 years :—

The matter is under examination.

(3) Equal pay of gratuity to expired workers end also to those appointed after 1-11-1956.

This demand has been conceded.

(10) Enhancement of Cycle Allowance:—

This demand has been conceded and orders have been issued in April, 1978 sanctioning enhancement of Cycle Allowance from Rs. 4 - p.m. to Rs. 8/— p.m.

(11) Agency Allowance—

The matter is under examination.

(12) Supply of Dress—

The demand of the work--charged employees for supply of Binny Cloth has been negatived as it will effect the poor--handloom weavers. But necessary action has been taken to supply handloom cloth in time.

(13) Accumulation of leave:—

The matter is under examination.

శ్రీ ఎమ్. ఓంకార్:—నాలుగు సంవత్సరాలుగా వింటున్న సమాధానమే ఈ రోజున వింటున్నాను. కొత్తదనం ఏమీ లేదు వర్క్ ఛార్జిడ్ సిస్టమును రద్దు చేసి ఎన్.ఎమ్.ఆర్. ను రెగ్యులరైజ్ చేయాలనేది ముఖ్యమైన డిమాండు. మద్రాసు ప్రభుత్వం జి.వో. 51 చేసి కొంతవరకు చేసింది. మన ప్రభుత్వానికి సానుభూతి ఉందని చెబుతూంటారు ఇది బ్రిటీషు ప్రభుత్వం కాలంలో వచ్చిన బానిస పద్ధతి అంటున్నారు. జి.వో. 1156 లో జాబ్ సెక్యూరిటీ గురించి కొన్ని హామీలు ఇచ్చారు. కొద్దిపాటి సవరణలు సరిపోవు. డిపార్టుమెంటు తయారు చేసి ఇచ్చిన జవాబును మంత్రిగారు చదివినారు. ప్రభుత్వాలు మారాయి కనుక వ్యవస్థలు మారాయి కనుక దయచేసి దీనిని మంత్రిగారు మానవతా దృష్టితో పరిశీలించి వారిని రెగ్యులరైజ్ చేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్. మానిక్ రావు:—నాలుగు సంవత్సరాలుగా వింటున్న జవాబు అంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు నెలల్లో ఈ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను సెక్రటరీ తో చర్చించి పరిష్కారానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఇప్పటికే కొన్నింటిపై చర్య తీసుకోడం జరిగింది. ప్రధానమైనది రెగ్యులరైజ్ కావాలనేది నేను వరంగల్లులోను చిత్తూరు లోను కొన్ని సమావేశాల్లో పాల్గొనడం జరిగింది. ప్రభుత్వం సానుభూతితో ఉందని హామీ ఇస్తున్నాను. మద్రాసు ప్రభుత్వం చేస్తారన్నారు. మెద్రాస్ ప్రభుత్వం చేసింది అన్నారు. మద్రాసు ప్రభుత్వం ఐదు సంవత్సరాలు రెగ్యులర్ సర్వీస్ ఉన్నవారి సర్వీస్ రెగ్యులరైజ్ చేసింది. కాని వారి వర్కులోడ్సు చూస్తే they have come to the end. They have come to the last point. I am proud that this Government will do lot of work 12-30 p. m
మనకి చాల ఉన్నాయి, పవర్ వర్క్సు డిపార్టుమెంట్స్ ఉన్నాయి. ఇర్రిగేషన్ డిపార్టుమెంట్స్ ఉన్నాయి. పంచాయతీరాజ్ డిపార్టుమెంట్స్ ఉన్నాయి. జిల్లా పరిషత్తు రోడ్సు ఉన్నాయి ఆర్. అండ్ బి రోడ్స్ ఉన్నాయి we have got very big long future policy to improve ఇంకో ప్రభుత్వం వారు చేసింది నేను చేయాలి అంటే—దానికి నేను సెక్రటరీలను ఇతర మంత్రులను విచారించి చాల తొందరగా చేస్తామని మనవిచేస్తున్నాను. వర్కు-చార్జిడ్ ఎంప్లాయీస్ కి ఎంత బెనిఫిట్ ఇవ్వాలో అంతా ఆలోచన చేసి చేయాలి. 80 శాతం 99 శాతం వరకు అంతా చేశాము. కొన్ని చెప్పారు. సైకిల్ అలవెన్సు అన్నారు, 4 రూపాయలు ఉన్నదానిని 8 రూపాయలు చేసినాము. ఇంకా చాల అడిగారు. పెన్షన్ కోసం అడిగారు. దీనిని కొంచెం ఇబ్బంది వస్తుంది. Pension is only as per Govepnment service. Once he is Government servant, he will be eligible for pension. If he is regularised, it comes to pension. అందుకే నేను మనవిచేసేది మిత్రులు ఓంకార్ గారికి మానవత్వం మీద ప్రజల మీద వీరల మీద ఎంత అభిమానం ఉన్నదో మాకు కూడా అంత

అభిమానం ఉందని వారికి నేను హామీ ఇస్తున్నాను. తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఒక నెలలో చేస్తారా?

శ్రీ ఎం. మానిక్‌రావు:—గౌరవనీయ సభ్యులు 4–7–77 న చి ఓపిక పట్టుకొని – – 14–7–1977 న ఇచ్చారు. నాకు కొంచెం టైము కావాలని కోరుతున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య:– మానవతా దృష్టితో చేసున్నాము అని హామీ బాగానే ఉంది. 240 రోజులు చేసిన వారిని రిట్రెంచి చేయకుండా ఉంశాలి. వారిని రెట్రెంచి చేయకుండా మీ మానవతా ధర్మాన్ని చూపుకుంటారా?

శ్రీ ఎం. మానిక్‌రావు :— మానవతా ధర్మానికి రోజులు కలుపుతున్నారు. ఎన్. ఎమ్. ఆర్. వర్క్స్ కంప్లీట్‌గా డిఫరెంటు eligible but has not completed 240 days, is not eligible.

re :—(2) Glut in the Tobacco Market.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, ఈ ఏడాది పొగాకు బాగా పండింది. వర్జీనియా పొగాకు 11.5 కోట్ల కిలోలు, నాటు పొగాకు 6 కోట్ల కిలోలు మొత్తం మీద 17.75 కిలోలు పంట పండింది. విదేశాలకు ఎగుమతి చేయడానికి గాని దేశంలో వాడుకోవడానికిగాని ఇందులో సుమారు 11.5 కిలోలు ఆస్కారం ఉన్నట్లు అంచనా వేయబడింది. ఈ ఏడాదిలో పొగాకు నాణ్యత మొత్తం మీద నాసిగానే ఉన్నది. మొత్తం పొగాకు లోగడ నాణ్యమైనది 50 శాతం ఉండగా ఈ ఏడాది 25 శాతము మాత్రమే ఉన్నది. ఇంగ్లండు, రష్యా, ఎక్కువగా దిగుమతి చేసుకుంటాయి. ఆ దేశాల్లో పొగాకు గిరాకీ నిరుటికన్న ఈ ఏడాది తక్కువగా ఉన్నది. పొగాకు నాసిగా ఉండం, గిరాకీ తక్కువగా ఉండడం ఉత్పత్తి ఎక్కువ కావడం ఈ కారణాల వల్ల ధర పడిపోవడంతో పొగాకు విక్రయంలో ఇబ్బంది ఏర్పడింది. పొగాకు రైతుల పరిరక్షణ బాధ్యత కేవలం పొగాకు బోర్డుది కేంద్ర ప్రభుత్వానిది అయినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం గురించి పొగాకు బోర్డుతోను, కేంద్రంతోను సంప్రదిస్తూ ఉన్నది. పర్యవసానంగా కేంద్రప్రభుత్వము ప్రభుత్వ ఖాతా మీద కోటి కిలోలు కొనుగోలు చేయడంతోబాటు వాణిజ్యసంస్థ ఖాతా క్రింద 50 లక్షలు కిలోలు కొనుగోలు చేయవలసిందని ప్రభుత్వ వ్యాపార సంస్థను కోరింది ఆ ప్రకారం ప్రభుత్వ వ్యాపారసంస్థ వాణిజ్య ఖాతా మీద ఇదివరకే 50 లక్షల కిలోలు కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వ ఖాతా మీద కొనుగోలు చేయవలసిన కోటి కిలోలలో చాలావరకు కొనడం జరిగింది. రైతుల సహకార సంఘాలద్వారాను రైతు బృందాలద్వారాను ఈ వ్యాపార సంస్థ కొనుగోలు చేసింది. వర్జీనియా పొగాకు 11.5 కోట్ల కిలోలలో దాదాపు 9 కోట్ల కిలోలు అమ్మకం అయింది. నాటు పొగాకు 6 కోట్ల కిలోలలో 23-6-78 నాటికి 4.8 కోట్ల కిలోలు మించి అమ్మకం అయింది. కర్నూలు కర్నూలు కడపజిల్లాలలోనూ, తెలంగాణాలో మహబూబ్‌నగర్ తదితర జిల్లాల

నాటు పొగాకు పండుచున్నది. కేంద్ర వాణిజ్య శాఖామంత్రిగారు, పొగాకు వ్యాపారులు, పొగాకు బోర్డు ప్రతినిధులతో 78వ సంవత్సరం మే 24 వ తేదీన చర్చలు జరపడం జరిగింది. ఇందులో పొగాకు వ్యాపార ప్రతినిధులు ముఖ్యంగా పెద్ద కంపెనీలవారు ఎండబెట్టిన పొగాకుని కొనుగోలు చేస్తామని నిరుటికన్న మరింత ఎక్కువగా కొనుగోలు చేస్తామని మాట ఇచ్చారు. నాటు పొగాకు ఎక్కువ పండే ప్రాంతాలలో ముఖ్యంగా కర్నూలు జిల్లాలోను పరిసర ప్రాంతాలలో పొగాకు కంపెనీలు పొగాకు కొనుగోలు చేయడంలేదని విన్నపాలు రావడం జరిగింది. ఈ స్థితి నుంచి తట్టుకోవడం కోసం రైతులు, పొగాకు కంపెనీలతో, ప్రతినిధులతోను కర్నూలులో 19-6-1978వ తేదీన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వాణిజ్య ఎగుమతుల చక్కెర చిన్న తరహా పరిశ్రమల శాఖా మంత్రిగారు రవాణా శాఖా మంత్రిగారు ఈ సమావేశంలో పాల్గొనడం కూడా జరిగింది. వ్యాపార ప్రతినిధులు మిగిలిపోయిన పొగాకును త్వరలో కొంటామని వాగ్దానం చేశారు, ఐ.ఎల్.టి.డి. కంపెనీవారు కర్నూలులో నాటు పొగాకు 1.2 కోట్ల కొనుగోలు చేసి ఉన్నారు. కాబట్టి ఈ ఏడాది 2.6 కోట్ల కిలోల నాటు పొగాకు కొంటామని మాట యివ్వగా 3 కోట్ల కిలోలు వరకు కొనుగోలు చేసేటట్లు వారిని ప్రోత్సాల పరచడం జరిగింది. నిరుడు 95 లక్షల కిలోలు నాటు పొగాకు కొనుగోలు చేసిన వజీరు సుల్తాను టొబాకోవారు ఈ సంవత్సరం ఇంతవరకు 2 25 కోట్ల కిలోలు కొనుగోలు చేసింది. అది 2.4 కోట్ల కిలోలు కొనుగోలు చేసే అవకాశం ఉంది. పొగాకు అమ్మకంలో ఏర్పడిన మాద్యం గురించి జాగ్రత్తగా అవసరమైనప్పుడల్లా గమనించడం జరుగుతున్నది. రైతులకు సహాయ పడటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోబడతాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వర్జీనియా పొగాకు, నాటు పొగాకు రెండు ఈ ఏడాది విస్తారంగా సాగు కావడం వల్లనూ మంచి దిగుబడి వచ్చినందు వల్లనూ ఈ ఇబ్బంది ఎదురయింది.

శ్రీ వల్లపరెడ్డి శ్రీనివాసురెడ్డి :— అలస్యమైనకొద్దీ నాణ్యత పోతుంది. మంత్రిగారు నేరుగా ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వముతో ఎందుకు చర్చించకూడదు? పెర్మనెంటు సొల్యూషన్ గురించి ఏమి ఆలోచిస్తున్నారు.

శ్రీ వెంకటరావు :—ఇబ్బందులకు గురి అయిన రైతులు డిస్ట్రెస్ సేల్స్ చేస్తున్నారు. పెద్ద కంపెనీ అయిన ఇ.యల్ టిడి వారిని ఈ పరిస్థితినుంచి తప్పించడానికి కొనాలని కోరడం జరిగింది. హెడ్ ఆఫీసు వారితో డాట్లాడి 30 మిలియనుల కిలోల పొగాకును కొనడానికి ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పింది చాల సబబుగా వుంది. న్యాయమైన రేటు యివ్వడానికి శాశ్వతప్రాతిపదిక పైన కొనే ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :-మంత్రిగారు ఎంత దీర్ఘమైన సమాధానము యిచ్చినప్పటికి సమస్య తీవ్రత అట్లాగే వుంది. పొగాకు పెద్ద ఎత్తున నిలువ వున్నపుడు రైతులు ఎట్లా యిబ్బంది పడుతున్నది తెలుసు. వారు కూడ రైతుకుటుంబంనుంచి

వచ్చినవారు. శాంతి భద్రతల విషయం ఏవిధంగా తయారైనది మొన్ననే అయ్యపు రెడ్డిగారు స్పష్టముగా చెప్పారు. వరంగల్, నల్గొండ జిల్లాలలో సుల్తాన్ టొబాకో కంపెనీవారు చార్మినారు సిగరెట్‌కి పనికివచ్చే పొగాకు వేయాలని ప్రోత్సహించడం. ఆ పొగాకు పండించిన తరువాత కొనము అని వారు పేచీలు పెట్టడం. తక్కువ ధర యివ్వడం జరిగింది. నిరుడు రు. 300 లకు అమ్ముడు అయినది ఇప్పుడు రు. 30 లకు కూడ అడగడం లేదు. ఆంధ్రప్రాంతములోను. ఇక్కడ కూడ వర్జీనియా నాటు పొగాకు, చార్మినార్ సిగరేట్‌కి పనికివచ్చే పొగాకు పెద్ద ఎత్తున నిల్వ వుండినది అందువల్ల వెంటనే విడుదల చేయడానికి, గిట్టుబాటు ధర రావడా కి చర్యలు తీసు కుంటారా? ఇది ఎప్పటిలోగా పూర్తి చేస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :–టొబాకో బోర్డు, కేంద్రము బాధ్యత కాని రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదని మంత్రిగారు అంటున్నారు. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారము లేదని అంటున్నారు. అది సబబు కాదు. రైతు దగ్గర ఎక్కువ వున్న భూమిని తీసుకొనగలిగిన ఈ ప్రభుత్వం, ఎసెన్షియల్ కమోడిటీస్ ఆక్టు క్రింద ధరల నిర్ణయాన్ని జారీచేసే అధికారం కలగిన ఈ ప్రభుత్వము, కంపల్సరీ లెవీ వసూలు చేసే హక్కు చేయగలిగిన ఈ ప్రభుత్వము, ఈ రోజున రైతులు పండించిన పంటను అమ్ముకొనేదానికి వీలులేక అలమటినూ వుంటే సహాయ మును అందించడానికి ఈ ప్రభుత్వనికి అధికారము లేదనడము చాల ఆశ్చర్యకరమైనది. అంత నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వము లేదు. ప్రభుత్వానికి వున్న అధికారాన్ని సద్వినియోగం స్తే 15 రోజులలో ఆయా కంపెనీలవరి చివరి గ్రామము వరకు కొనడానికి సిద్దపడతాయి. ఈ ప్రభుత్వము తనకు వున్న అధికారాన్ని రైతులకోసమువినియోగి స్తుందాదా లే అనేది సమస్య. పూర్తిగా వినియోగించాలని ముఖ్య మంత్రిగారికి, వెంట్రావు గారికి అపీల్ చేస్తున్నాను. ఎట్లా వుపయోగించాలని చెప్పమంటే చెప్ప డానికికూడ సిద్ధముగా వున్నాను. 36 మిలియన్స్ కిలోల పొగాకు అని ఐ.యల్.టి.డి. కంపెనీ వారు చెప్పడం జరిగింది. ఆ అంకెల గారడలో కిపోవద్దు. రైతులు పండించిన యావత్తు పొగాకు అమ్ముడు పోవాలి. ఎంత పండించారు అనేది ఎవరు అంచనా వేశారు? 36 మిలియన్స్ కిలోలు అని వారు అంటున్నారు. వారు ఏవిధంగా అంచనా వేశారు ? ఎకరానికి 4 వేల కిలోల కంటె పండదని వారు అంటారు. 10 వేల కిలోలు పండించిన విషయం వుంది. అందువల్ల రైతు పండించిన చివరి గ్రాము వరకు కొనాలని శాసించే అధికారం ఈ ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వము ఆర్డినెన్స్ ఇస్యూ చేయవచ్చు. ఒక సంవత రమో, 2 సంవత్సరాలలో పొగాకును కంట్రోల్ చేస్తాము. ప్రొహిబిట్ చేస్తామంటే ఇప్పుడున్న పొగాకు అంతా కొంటారు. కంపెనీల యజమానులతో చర్చించవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వానికి వున్న అధికారాలను వినియోగించ కొనడానికి సిద్ధము కండి. రైతులకు రక్షణ కలుగుతుంది. ఎలాంటి చర్య తీసుకొనకపోతే రైతులనుంచి విప్లవము వస్తుంది. వారిలో పెద్ద కనువిప్పు కల్గినది. కొన్ని బందులు జరిగాయి, లా అండ్ ఆర్డరు ప్రోబ్లమ్ కాకముందే ప్రభుత్వము మేల్కొని రైతులకు సహాయపడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ సంవత్సరం పొగాకు సర్వనాశనము అయిన విషయం అందరకు తెలుసు. నాటు పొగాకు విషయములో ప్రభుత్వం పట్టించుకోవాలి. యస్. టి.సి వారు వచ్చారు రైతులు పడుతున్న ఇబ్బందులు అంతా యింతా కాదు. ఎంతకైనా కొనండి యిస్తామనే స్థితిలో రైతులు వున్నారు. 155 మిలియన్స్ కిలోల పొగాకు పండుతున్నది. 185 మిలియన్స్ కిలోల పొగాకు పండుతున్నట్లు చెబుతున్నారు. ఎంత పండుతున్నది ఎవ్వరూ చెప్పలేకుండా ఉన్నారు. మంత్రిగారు యిచ్చిన లెక్కలు వారికి సంతృప్తి కల్గించదేమో, రైతు పండించిన ప్రతి కిలో పొగాకు కొనాలి. అప్పుడు న్యాయము చేసినట్లు అవుతుంది. ఎంత చేసినా నాటు పొగాకు 20 వేల టన్నుల కంటె కొనలేకుండా వున్నారు. మిగతా 10 వేల టన్నుల నాటు పొగాకు ఏమి చేస్తారు? రైతులకు రక్షణ కల్పించాలి. లేకపోతే రైతు ఆర్థికముగా చితికిపోతాడు. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు ప్రభుత్వానికి రైతులు పన్నులు కడుతున్నారు. రైతులకు ప్రభుత్వము ఏమి సహాయము చేస్తున్నదని అడుగుతున్నాను. ప్రభుత్వము నిర్ణయించిన ధరకు వెంటనే పొగాకు విడుదల అయ్యే చర్యను తీసుకోవాలని మనవి చేస్తున్నాను. లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం దాడిజరిగే యిబ్బంది ఏర్పడుతుంది. యస్ టి. సి ద్వారా కొంటారో, గవర్నమెంటు అకౌంట్ పైన కొంటారో ఏదో ఏర్పాటు చేయాలి.

శ్రీ పి. వెంకటరావు :—అధ్యక్షా....

మిష్టర్ స్పీకర్ :- వెంకటరావుగారూ, ఇట్లా అందరూ మాట్లాడడానికి లేస్తే ఎట్లా ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఇది చాలా ముఖ్యమైన సబ్జక్టు. మిగతా బిల్స్ మీద కంటె దీనికి ఎక్కువ మాట్లాడే అవకాశము యివ్వాలి.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—దీనిపైన 2 గంటల చర్చకు అవకాశము ఇవ్వాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :—నోటీసు పంపండి. తరువాత చూస్తాను వర్జీనియా క్యూర్డు పొగాకు విషయము తెలుసు. నాటు పొగాకు విషయము తెలియదు. మొదటిది రైతుల దగ్గర ఇప్పుడేమి లేదు. అంతా అమ్మి వేశారు.మా ప్రాంతములో

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షులవారు హౌస్ కమిటీని వేస్తే పొగాకు నిల్వ వున్నదో లేదో తెలుసుకొనవచ్చును.

మిష్టర్ స్పీకర్ :—రైతుల దగ్గర లేదు. కంపెనీల దగ్గర వుంది. 12-50 p. m.

Sri S. Jaipal Reddy : — The Speaker should not enter into such controversies. Because, if the Chair begins to arbitrate on the merits of the motion..

Mr. Speaker : — No, No I am not, but I am to say, మా వైపు అమ్మేశారు.

శ్రీ జి. అయ్యపు రెడ్డి :— ఏమరు చెప్పేది నిజమే కాని నాటు పొగాకు వుంది.

శ్రీ వై. వెంకట్రావు :— చాలా మంది గౌరవ సభ్యులు రైతులను రక్షించాలని ఆవేశంగా చెప్పారు. మేము కూడా రైతు కుటుంబం నుండి వచ్చిన వారమే. మాకు రైతు కష్టనష్టాలు బాగా తెలుసు. కర్నూలు ప్రాంతంలో 35 మిలియన్ కె.జి.లు వుండేది నిర్వివాదాంశము. ఒక మిలియన్ కె.జి. అటూ ఇటూ వుండవచ్చు కాని మెహబూబ్‌నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ప్రాంతాలలో 24 మిలియన్స్ కే.జి.లు వుంది. నాటు పొగాకు 4.8 కోట్ల వరకూ అమ్మటం జరిగింది. డిస్ట్రెస్‌గా అమ్ముకుంటున్నారని నాకు తెలిసిన తరువాత ప్రభుత్వం కదిలింది. జూన్ 9వ తేదీన మంత్రిమండలి సభ్యులు, షుగర్ శాఖా మంత్రి, రవాణా శాఖామంత్రి పొగాకు కంపెనీ ప్రతినిధులు అంతా సమావేశమై కూలంకషంగా దీన్ని గురించి చర్చించడం జరిగింది త్వరితగతిని కొనాలని చెప్పడం జరిగింది. డైరెక్టరుగారిని, ఉన్నతాధికారులను కర్నూలుకు 24వ తేదీ పంపటం జరిగింది. రైతులకు రక్షణ కలిగించాలని, ఆదుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం. ఏ విధంగానైనా కొనాలనే ఉద్దేశంతో వున్నాము ఒక్క కర్నూలులోనే కాకుండా ఎక్కువ సరుకు వున్నా మొత్తం క్లియర్ చేయించి కొనాలని చెప్పడం జరిగింది. దీన్ని గురించి సహాయక చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## CONDOLENCE MOTION

**On desmise of Sri M. Krishna Reddy. former M.L.A.**

**Dr. M. Channa Reddy:**—Sir. I beg to move that

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Krishna Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

**Mr. Speaker:**— Motion moved.

డా. యం. చన్నారెడ్డి :—అధ్యక్షా, 1967 నుండి 1972 వరకూ అసెంబ్లీ సభ్యులుగా వున్న శ్రీ కృష్ణారెడ్డిగారు మే 11వ తేది పరమపదించారు. వారు మరణం మన రాష్ట్రానికి తీరని నష్టం, వారు 15 సంవత్సరాల పాటు మిలటరీలో ఉద్యోగం చేసి తరువాత ప్రజాయుత కార్యక్రమాలలో శ్రద్ధ తీసుకొని, తరువాత అసంబ్లీకి ఎన్నుకోబడి కడప జిల్లా రాయమూరు తాలూకాలో ప్రముఖ పాత్ర వహించినవారు. అసెంబ్లి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. వారు హఠాత్తుగా చనిపోవడం దురదృష్టకరం. వారి కుటుంబానికి సానుభూతి తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలుగచేయవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను.

**Sri S. Jaipal Reddy:**—Mr. Speaker Sir, On behalf of the Janata Party, I whole-heartedly associate myself with the Motion tabled by

the Leader of the House and sentiments expressed by the Leader of the House in this behalf. Mr. Krishna Reddy was a Members of this H ouse for 1967-72 rendered yomen service in public life and we deeply condone his death and we support the Motion which extends condolence to the bereaved family.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, గౌరవనీయులైన సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నను. శ్రీ కృష్ణారెడ్డి గారి మరణం పట్ల మా పార్టీ తరఫున హృదయపూర్వక సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) :— కృష్ణారెడ్డి మరణం వల్ల సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానంతో పూర్తిగా ఏకీభవిస్తూ మా పార్టీ తరఫున వారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంలో సంపూర్ణంగా ఏకీభవిస్తూ కృష్ణారెడ్డి గారి కుటుంబానికి మా సానుభూతిని తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— సభ్యులు ప్రకటించిన సెంటిమెంట్స్‌తో పూర్తిగా ఏకీభవిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. సభ్యులందరూ ఒక్క నిమిషం మౌనంగా నిలబడవలసిందిగా కోరుతున్నాను.

The question is

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M. Krishna Reddy, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The motion was adopted nem con all mombers standing.

## PAPERS LAID ON THE TABLE

1. Rules or Amendments to Rules to G.O.Ms.No. 171 P.R. Dept

The Minister for Panchayati Raj (Sri M. Baga Reddy):- Sir, I beg to lay on the Table a copy of the no ification with which certain rules or amendments to Rules have been made through G.O.Ms No 171 Panchayati Raj (Samithi-I) Department. dated 10-2-1978 and published in the Rules Supplement to Part I of the A.P. Gazette (Issue No. 8 dated 9th March, 1978 at page 106 to 110, as required under sub-section (2) of the 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act. 1959. 1-00 p. m.

(2) G.O. Ms. No : 343, P-R. (Sami his-I) Dept,, dt : 10-4-78 with Rules under Section 217 (I) of A.P. Gram Panchayat Act, 1964 etc,,

The Minister for Panchayat Raj ;— Sir, I beg to lay on th Table a copy of the G.O. Ms. No : 343, Panchayati Raj (Samithis-I

Department dated: 10-4-1978 with which certain rules have been made under section 217 (1) of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and published at pages 1—10 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated: 11-5-1978 as required under Sub-Section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act 1964

Mr. Speaker: — Papers laid ou the Table.

Papers placed on the Table.

(3) Decisions of Business Advisory Committee dt: 23-6-1978.

Dr. M. Chenna Reddy: — Sir, I beg to place on the Table a copy the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 23-6-1978.

Mr. Speaker. — Papers placed.

ANNOUNCEMENTS

(1) Re' Time fixed for the receipt of Amendments to Bills.

Mr. Speaker — Now, I am to announce to the House that the amendments to the following four Bills will be received upto 5-00 p.m., of 26th June 1978:

(1) A.P. Land Encroachment (Amendment) Bill, 1978.

(2) The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978.

(3) The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1978.

(4) The Indian Parternship (A.P. Amendment) Bill, 1978.

2) Reg: Joining of some of the Members into Congress (I) Party:

Mr. Speaker :— I am to inform that I have received letters from the following Members that they have joined into Congress (I) Party.

1. Shri C. Ramachandra Reddy.

2. Shri S. Palakonda Rayudu.

I have also received communication from the Leader of Andhra Pradesh Legislature Congress (I) Party, informing me that the above membershave been admitted into the Andhra Pradesh Legislature Congress (I) Party.

(3) Reg : Nomination of Panel of Chairman for the Second Session:

Mr. Speaker :— I am to announce to the House that I have nominated the following members to the Panel of Chairman for the Second Session:—

1. Shri A. Eshwar Reddy.
2. Smt. M.N. Vijayalaksmi.
3. Shri S. Alwar Das.
4. Shri K.B. Siddayya.
5. Shri S. Sambaih.
6. Shri K. Govinda Rao.

(4) Nomination of the Minister for Excise as Member of the B.A.C.

Mr. Speaker,—I am to annouce to the House that I have nominated Sri P. Ganga Reddy, the Minister for Excise and Legislative Affairs to be a member of the Business Advisory Committee in place of Sri N. Bhaskara Rao, Minister for Law since he has resigned from the Committee.

Government Bills.

The A.P. (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978.

Sri N. Janardhana Reddy:—I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978".

Mr. Speaker:—Motion moved, The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1978".

The Motion was adopted and the Bill was introduced.

The Hyderabad Municipal Corporation (Amendment) Bill. 1978

Sri V. Nageswara Rao:—Sir, I beg to move :

"That leave be granted to intoroduce the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1978".

Mr, Speaker : —Motion moved. The question is :

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1978".

The motion was adopted and the Bill was introduced.

The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1978

Sri V. Nageswara Rao : —Sir, I beg to move :

' That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1978.

Mr. Speaker:—Motion moved. The question is;

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1978".

The Motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Municipalities (Third Amendment) Bill, 1978

Sri V. Nageswara Rao:—Sir, I beg to move;

"That leave be granted to introduce the Andhra Prades Municipalities (Third Amendment) Bill, 1978."

Mr. Speaker:—Motion moved. The question is:

' That leave be granted to introduce the Andhra Pradesl Municipalities (Third Amendment) Bill, 1978',.

The Motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Municipalities (Fourth Amendment) Blil, 197

Sri V. Nageswara Rao:—Sir, I beg to move:

' That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978".

Mr. Speaker:—Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978".

The motion was adopted and the Bill was introduced.

The Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1978

Sri K. B. Narasappa:—Sir, I beg to move:

"That leave be granted to introduce the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1978".

Mr. SPeaker :—Motion moved. The Question is:

That leave be granted to introduce the Indian partnership (Andhra Pradesh Amendment ) Bill, 1978.

The Motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978

Sri M. Baga Reddy;—Sir, I beg to move:

"The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be taken into cosideration".

Mr. Speaker :—Motion moved.

Sri M. Baga Reddy :— Sir, I beg to move an amendment to clause I.

"In sub-clause (1) for "the Andhra Pradesh Gram Panchayats Second Amendment, Act, 1978", substitute "the Andhra Pradesh Gram Panchayats (Amendment) Act, 1978".

Mr. Speaker :— Amendment moved.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, 23 వ తేదీన లీవ్ అబ్టేన్ చేసిన బిల్లులు అనేకము యీ రోజు ఎజండాలో యింక్లూడ్ కాబడలేదు. ఎందుచేతనో తెలియదు. అందులో ఒకటి యీ మంత్రిగారికి సంబంధించింది కూడ వుంది.

మిస్టరు స్పీకరు :— ఒక విషయం మనవి చేస్తాను. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఆ రోజు కొన్ని బిల్సును సెలక్టు కమిటీకి పంపుదామా లేక ఎట్లా చేద్దాము అని ఆలోచించి మన్నము చర్చించిన తర్వాత చూస్తాము అని అపోజిషను లీడర్సు అనుకున్నారు. అందువల్ల యీ ఎజండాలో రాలేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— బి. ఎ. సి లో దేనికి ఎప్పుడు ఎంత టైము యివ్వాలనేది చర్చించడం జరుగుతుంది తప్ప మెరిట్సు ఆఫ్ ది లెజిస్లేషను బిఫోర్ అజ్ చూడరు. సెలక్టు కమిటీ కొరకు మూవ్ చేయాలా లేదా అనేవాటిలోకి పోకూడదు. అటువంటి వాటి గురించి చర్చ అసెంబ్లీలో జరుగుతుంది. ఆ క్షణములో నేను లేను. ఆనాడు అసెంబ్లీలో మధ్యాహ్నం బంజరు భూముల పంపిణి మీద చర్చలో పాల్గొనే నిమిత్తం నేను యిక్కడికి బి. ఎ. సి. నుండి వచ్చాను. చాల ముఖ్యమైన సవరణలతో కూడుకున్న ప్రతిపాదనను అక్కడ పెట్టారు. ఎస్. సి లకు

రిజర్వేషను యివ్వాలా అక్కర లేదా అనేది. ఇవ్వాలనేది ప్రభుత్వ విధానమని సమితులలో పరిషత్తులలో కోఆపరేటివ్స్‌లో అన్ని చోట్ల యిస్తామని ప్రకటన చేసి బిల్లును యింటర్‌డ్యూస్ చేసి అసెంబ్లీ ముందు మధ్యాహ్నం మూడు గంటలకు ప్రవేశపెట్టి 5 గంటలకు వెనక్కు నెట్టాలని ప్రయత్నం చేసే....

Mr. Speaker :—I want to clarify it.

ఆ రోజు జరిగిందేమంటే ప్రభుత్వం బిల్లు తేవాలని చేశారు. సుందరయ్య గారు, లచ్చన్నగారు బి. ఎ. సి. లో కూర్చుని-దురదృష్టవశాత్తు మీరు లేరేమో-అందరు కలసి ఏమన్నారంటే ప్రస్తుతం పంచాయతీలకు ఎక్స్‌టెండు చేసి మిగతా వాటి విషయములో లీడర్సు కూర్చుని కన్సిడరు చేసి ఆ బిల్లు ఏ రూపములో తెస్తే బాగుంటుందో ఆలోచన చేసిన తరువాత చేద్దామని యివాళ బి ఎ.సి. పెట్టుకున్నారు. అందువల్ల యీ రోజు తీసుకురాలేదు, లేకపోతే బిల్లు తేవడానికి యిబ్బంది లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— బి. ఎ. సి. ఫంక్షన్ ఏమిటి? మనముందున్న లెజిస్లేషను మెరిట్సులోకి పోవచ్చునా ? సెలక్టు కమిటీకి రెఫర్ చేయదగినా లేదా అనేది చర్చించడం బి ఎ. సి. పరిధిలో వుందా ?

మిస్టరు స్పీకరు :—అందరు కలసి యీ రకంగా చేస్తే బాగుంటుందన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ముఖ్యమంత్రిగారు ఒక మీటింగు పెట్టారు. అన్ని పార్టీలవారిని పిలిచారు. ఆనాడు యిన్‌కంక్లూజివ్ గా డిస్కషన్సు జరిగాయి, మళ్ళీ పిలుస్తామన్నారు. తిరిగి చర్చ చేస్తామన్నారు. ఆ రకంగా రెండవ సమావేశము ఏర్పాటు చేయలేదు. మమ్ములను పిలువకుండా ఎలక్షన్సును వాయిదా వేసి దానికి జవాబు చెప్పింది ఏమంటే గౌతు లచ్చన్నగారితో సుందరయ్యగారితో మాట్లాడాను. వారిద్దరితో మాట్లాడిన తరువాత వాయిదా వేశానన్నిపత్రికలలో ప్రకటన చేశారు? అది నేను చూశాను.

మిస్టరు స్పీకరు :—పత్రికలలో ఏమి ప్రకటన చేశారో తెలియదు, బి. ఎ. సి. లో నేను వున్నాను గాబట్టి చెబుతున్నాను. ఇతర పార్టీ లీడర్సు వున్నారు. రాజేశ్వరరావు వున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— బి ఎ.సి. ఫంక్షన్ అది కాదు.

Mr. Speaker ,—You yourselves have agreed for the postponement.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎగ్రీ అయినారు?

మిస్టరు స్పీకరు :—అక్కడ బి.ఎ.సి. లో వుండిన లీడర్సు అందరు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మీరు అలా అంటే ధర్మం కాదు. నేను ఆ రోజు చర్చలో పాల్గొనే నిమిత్తం యిక్కడకు వచ్చాను. చాలా ముఖ్యమైనటువంటి బిల్లును వాయిదా వేయాలని ఆలోచన చేసి సవరణల గురించి చర్చలు చేసి

యీ రకంగా బిహైండ్ అవర్ బేక్ గదులలో కూర్చుని పెద్దలు చేయడం మంచిది గాదు,

Mr. Speaker :—That is a serious charge Mr. Sriramamurthy. బిహైండ్ బేక్ జరుగలేదు. అన్ని పక్షాల నాయకులు సమావేశములో చెప్పినటు వంటి మాటగాని బిహైండ్ చేయాలని ప్రభుత్వానికి లేదు. స్పీకరుగా నాకు లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, మీరు యీ రకంగా నిర్ణయం చేస్తే మంచిది గాదు.

మిస్టరు స్పీకరు :—మళ్ళీ అదే చెబుతున్నారు. నేను నిర్ణయం చేయలేదు. మీ పార్టీ తరఫున........

Sri B. Srirama Murthy —I was not present there. I don't allow that to be discussed. నేను లేకుండా మీరు అని అంటే ఎట్లా ?

మిస్టరు స్పీకరు :—ప్రతిపక్ష నాయకులందరిని పిలిచారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—దేనికి పిలిచారు?

Mr. Speaker:—As a matter of fact, this was postponed on request of the opposition leaders and not because of the Government.

Sri B. Srirama Murthy:—You may also be a party to that adecision in the B.A.C. I am not a party to that.

Mr. Speaker:—This is a different matter. On their request it was done.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరి రిక్వెస్ట్ మీద జరిగిందో మంత్రిగారు చెబుతున్నారు. మీరు శ్రమపడవలసిన అవసరం లేదు.

Mr. Speaker;—I was the Chairman of the B.A.C. Therefore, I am telling the fact,

శ్రీ బి. శ్రీరామమూర్తి :—బి.ఎ.సి. ఫంక్షన్స్ ఏమిటి? మెరిట్స్‌లోకి పోయి యీ పట్టణం చేయవచ్చునా లేదా అని రిజర్వేషను యివ్వవచ్చునా యివ్వ కూడదా అని చర్చించేది బి.ఎ.సి. ఫంక్షనా? దయచేసి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—బి.ఎ.సి. హౌస్ బిజినెస్ చూచుకుంటుంది. అది కాదనడం లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—మరి అలాంటప్పుడు అక్కడ ఎలా చర్చకు వచ్చింది, ఎలా నిర్ణయం జరిగింది, యిది నిర్ణయమని ఏ రకంగా చెబుతున్నారు?

మిస్టర్ స్పీకర్ :—నిర్ణయం చేయలేదు. అందరు రిక్వెస్ట్ చేసి పోస్ట్‌పోన్ చేయమన్నారు. కాబట్టి పోస్ట్‌పోను చేస్తున్నారని చెబుతున్నాను. అంతేగాని ఎజండాలో లేవడానికి నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అది ఎ.బి.సి. పని గాదు.

Mr. Speaker;—I know the scope of the B.A,C Mr. Sri Rama Murthy. But what I told you is all of your people have joined there and asked them to postpone.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—ఎవరు జాయిన్ అయినారు? బి.ఎ.సి. లో టైమింగ్స్ నిర్ణయం చేస్తే నిమిత్తమని ఆ సమావేశానికి నేను వచ్చాను. మెరిట్స్ ఆఫ్ ది బిల్ చర్చ చేయడానికి కాదు.

Mr. Speaker:—In fact Government also was not prepared io discuss about the merits because the opposition wanted the Bill be postponed, they said let it be postponed.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—బి.ఎ.సి. గురించి మాకు తెలుసు. మీరు స్పీకరుగా వున్నారు లీడర్ ఆఫ్ ది హౌస్ ఏ బిజినెస్ అయితే అసెంబ్లీలోకి తీసుకొని రావాలనుకుంటారో వాటికి బి.ఎ.సి.లో కూర్చొని టైము నిర్ణయం చేయడం అనేది మనం చేస్తాము. దీనిని పోస్టుపోన్ చేయాలి. ఈ రిజర్వేషను మంచిది కాదు. ఈ రిజర్వేషను చేస్తే ప్రమాదం. మా ప్రభుత్వానికి ప్రమాదం లేకపోతే రాజ్యాంగానికి వ్యతిరేకం అని మెరిట్సు ఆఫ్ ది బిల్సు చర్చ చేయడం మంచిది కాదు.

1–10 p.m. మిస్టర్ స్పీకరు :—అక్కడ మేము మెరిట్సు గురించి చర్చించలేదు. ఈ బిజినెస్‌ను మనం పోస్టుపోన్ చేస్తే బాగుంటుందని వారు అన్నారు. మీరు అంతా చర్చించడానికి అవకాశం ఉండేట్లు చేద్దామని అనుకున్నాము. శ్రీ లచ్చన్నగారు సుందరయ్యగారు మెరిట్సు, డిమెరిట్సు గురించి పోలేదు. ఎవరూ కూడా మెరిట్సు, డీమెరిట్సులోకి పోలేదు. We never went into the merits of the case. O course, you may not be present' The opposition leaders discussed the whole matter and said it may be postponed. That is why it is postponed. If you say it is not binding on you we will bring it on the agenda.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మేము అవసరం లేకుండా ఏవరైనా నిర్ణయం చేస్తే నేను దానికి బాధ్యుడను ఎలాగౌతాను చెప్పండి. నాకు సంబంధం ఏ రకంగా ఉంటుంది చెప్పండి?

Mr. Speaker .—You are perfectly entitled to say that you are not responsible. But so many gentelemen on he opposition side..

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇది చర్చచేసే అంశం అయితే నేనూ ఉండేవాడిని.

Mr. Speaker .—We never went into the merits of the case. Mr. Bhattama Srirama Murthy.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—బి.ఎ సి. లో ఈ రకమైన నిర్ణయాలు చేసుకోడానికి జరిగినటువంటి సమావేశం కాదు, చాలా ముఖ్యమైన బిల్లులు

మధ్యాహ్నం 3 గంటలకు ప్రవేశపెట్టి 5 గంటలు అయిన తరువాత దీనిని వాయిదా వేసి ఎజెండాలో మరునాడు రాకుండా చేసిన నిర్ణయం ఏదైతే ఉందో ఆ నిర్ణయం ఎక్కడ తీసుకున్నా, ఎవరు తీసుకున్నా మాకు సంబంధం లేని నిర్ణయం కాదని నేను మనవిచేయడం ధర్మమని భావిస్తున్నాను. అంతేకాదు ఇది చాలా ముఖ్యమైనటువంటిది కూడా. ఈ రిజర్వేషను అనేది హరిజనులకు కావాలని, ఇస్తామనిచెప్పి ప్రకటనలుచేసి పత్రికలలో వచ్చిన తరువాత, బిల్లు ప్రవేశపెట్టిన తరువాత దీనిని ఏ రకంగా వెనుకకు పెట్టుతారు.

మిస్టర్ స్పీకర్ :—అది కాదండి...

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఎజెండా ప్రకారం డిస్కస్ చేయాలి Under what rule is the dialogue, Sir.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—అధ్యక్షా, ఇంతకుముందు అసెంబ్లీ ఎలక్షన్సు కోసం ఏ ఓటర్సు లిస్టునైతే ప్రభుత్వం ప్రిపేర్ చేస్తున్నదో దానినే పంచాయితీ రాజ్ ఎలక్షన్సు కోసం వాడుకొనేది. ఈ మధ్య ప్రభుత్వం ఓటింగుకు వయోపరిమితిని 21 సంవత్సరాలనుంచి 18 సంవత్సరాలకు చేయాలనే నిర్ణయం తీసుకున్నది. దీనివల్ల చాలామంది యువకులకు ఎన్నికలలో పాల్గొనే అవకాశం దొరుకుతుంది. భారత దేశంలో వేరే రాష్ట్రాలు కూడా ఈ విధంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు నిర్ణయం, కూడా తీసుకున్నాయి. ఎలక్షన్సు తొందరగా పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జూన్ 6వ తేదీన ఒక ఆర్డినెన్సు ఇస్యూ చేసింది. దాని ప్లేసులో ఈ బిల్లును తీసుకొని రావడానికి ఇది ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది, ఈ రిజర్వేషన్సు మొదలైన వాటిలో ప్రభుత్వం ఎనౌన్సు చేసినటువంటి డెసిషన్సునుంచి వెనుకకు పోవాలని కాని, వాటిని ఇంప్లిమెంటు చేయకూడదని కాని ఏమీ లేదు. మొన్న జరిగిన సమావేశంలో నేను లేను. మేము ఆలోచన చేస్తున్నాము, కొంత ఆగితే మా సజెషన్సును కూడా ఇన్‌క్లూడ్ చేయడానికి అవకాశం ఉంటుందేమోనని లీడర్సు ఆఫ్ ది అపోజిషన్ పార్టీస్ వారు అనడంవల్ల అలాగ చేయడం జరిగింది కాని ప్రభుత్వంనుంచి డిలే చేయాలని లేదు. ఇది సింపుల్ అమెండుమెంటు కాబట్టి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—పంచాయతీ వ్యవస్థలో తగిన మార్పులు తేవాలన్న ప్రయత్నం ఈ మధ్య ప్రభుత్వం చేస్తే వారి తాలూకు ఉద్దేశ్యాన్ని పత్రికా రూపంలో వివిధ మంత్రులు పదేపదే ప్రకటించడం జరుగుతూ వచ్చింది. వీటిగురించి ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. ఈ తరుణంలో దయతో ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులతో కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వారి మనసులో ఉన్న ఉద్దేశ్యాలను చెప్పడం వాటిమీద స్థూలంగా చర్చ చేయడం జరిగింది అయితే ఆ చర్చ సందర్భంలో, వారు చెప్పింది తాత్కాలికమైన ప్రిలిమినరీ డిస్కషను, ఇది అయిన తరువాత ఇంకొక చర్చ

చేసుకోవడం జరుగుతుంది. దానిమీద ఒక నిర్ణయం తీసుకుందామని కూడా వారు ఒకమాట చెప్పడం జరిగింది అయితే ఏ తరుణంలో కూడా పంచాయతీ ఎన్నికలు కాని, పంచాయతీ సమితి ఎన్నికలు కాని, పరిషత్ ఎన్నికలు కాని వాయిదా వేయాలనే సూచన నాకు తెలిసినంతవరకూ ప్రతిపక్షంనుంచి రాలేదు. వాయిదా కావాలని చెప్పలేదు. మేము ఆ సలహా చెప్పలేదు.

మిస్టర్ స్పీకరు:— 18 సంవత్సరాల వయోపరిమితి ప్రవేశ పెడతామని అంటే ఓటర్సు జాబితా మొదలైనవన్నీ తయారుచేయుటకు దీనిని వాయిదా వేసి అయినాసరే 18 సం. ల వయసు వారందరికి ఓటర్సుగా తీసుకునే ప్రతిపాదనచేస్తే బాగుంటుందని మనవాళ్లే సజెస్టు చేయడం జరిగింది.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:—అది సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశం.

మిస్టర్ స్పీకరు:— ఇక్కడకూడా జరిగింది.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:— నన్ను చెప్పనివ్వండి. మీరు ప్రభుత్వాన్ని వెనుక వేసుకొని వస్తే ఎలాగా? The Minister concerned is there. He can get up and reply if I am wrong.

మిస్టర్ స్పీకరు:— నేను ప్రభుత్వం గురించి చెప్పడం లేదు. బి.ఎ.సి. లో చర్చకు వచ్చిందని చెబుతున్నాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:— అక్కడ ఎలాగ వస్తుంది? పంచాయతీ చట్టంలో తేవలసిన మార్పుల గురించి జరిగినటువంటి సమావేశం గురించి బి.ఎ.సి లో ఎలాగ వస్తుంది ?

మిస్టర్ స్పీకరు:— ప్రతిపక్షనాయకులు సూచించలేదు అంటే ఎలాగ నా దగ్గిర సూచించారు. 18 సంవత్సరాల వయోపరిమితివారిని చేర్పించడానికి ఆలస్యం అయినా మీరు మంచి సవరణ చేస్తున్నారు. కనుక వాయిదా వేయడానికి ఒప్పుకున్నామని ప్రతిపక్షనాయకులు అన్నారు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:— మేము ఏమి చెప్పామోమాకు తెలుసు దానిని గురించే మాట్లాడబోతున్నాను. దయచేసి కొంచెము ఓపిక పట్టండి. మీరు ప్రభుత్వం పక్షాన మాట్లాడితే మాకు కొంచెము ఇబ్బంది అవుతుంది.

Mr. Speaker:— You are levelling a wild charge, because o the knowledge I have got, I am telling you.

ఖాట్టం శ్రీరామమూర్తి:— నేను మాట్లాడుతూ ఉంటే మీరు సమాధాన చెబితే ఎలాగ? మినిస్టరు ఉన్నాడు సమాధానం చెబుతాడు. ఇది ధర్మమా, ఇ ఎక్కడైనా విన్నామా? నేను ఎంతోకాలం నుంచి ఎమ్. ఎల్. ఎగా ఉన్నాను.

Mr. Speaker;— If I have some knowledge about it. am I no titled to correct you?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— నేను మిమ్ములను తప్పు అని ఎలాగ చెప్పగలను? చెప్పేది అతను చెబుతాడు. మీ రెందుకు చెప్పాలి?

You are wrong- You are not correet. I can assert my right.

Mr. Speaker:— You people have agreed to the postponement.

Sri Bhattam Sriramamurthy:— You are not correct. That has never happened in that meeting. నేను సెక్రటేరియట్ మీటింగు గురించి చెబుతున్నాను. సెక్రటేరియట్‌లో జరిగినటువంటి మీటింగులో ఎన్నికలు వాయిదా వేయాలనే ప్రశ్న రాలేదు. 21 సంవత్సరాలకు బదులు 18 సంవత్సరాలు మాత్రమే ఉండాలని మా పార్టి తరఫున నేను చెప్పాను. సుందరయ్యగారు, లచ్చన్నగారు చెప్పారు. అందులో రహస్యం లేదు, పొరపాటు లేదు. నేను ఇంకొక మాట కూడా చెప్పాను. మా సలహాలతో, మా సూచనలతో కలిపి ఒక సమగ్రమైన శాసనం ప్రభుత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే, ఒకవేళ తప్పనిసరిగా వాయిదా అవసరమై కూడా వాయిదా వేస్తే కూడా, ఒక మంచి పనికోసం వాయిదా పడింది అనే ఉద్దేశ్యంతో మేము ఆలోచన తేమని కూడా నేను అందులో చెప్పాను. ఆ రోజు ఏ నిర్ణయాలకు రాలేదు, అసలు వాయిదా వేయడమా లేదా, ఈ చర్చలు కొనసాగించడమా లేదా అన్న నిర్ణయానికి కూడా రాలేదు. Only preliminary discussion, an explanatory discussion was held. అది మాత్రమే జరిగింది. తరువాత రెండవ సమావేశం చేసుకుందాం అన్నారు. కానీ రెండవ సమావేశం జరగలేదు. అది జరగకముందే పత్రికలలో ఒక ప్రకటన వచ్చింది. ఎన్నికలు వాయిదా వేస్తున్నాము. ఎన్నికలు పెట్టడం లేదు అని ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన ఇచ్చారు. అది ప్రకటిస్తున్నప్పుడు కారణం ఏమి చెప్పారంటే గౌతు లచ్చన్నగారితోను, పుచ్చలపల్లి సుందరయ్యగారితోను మాట్లాడాను, వారిద్దరితో మాట్లాడిన తరువాత ఎన్నికలు వాయిదా వేయడానికి నిర్ణయం చేసుకున్నాం అన్న మాట పత్రికలలో నేను చూసిన విషయాన్ని నేను ఇక్కడ మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మీరు ఏదైనా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మాతో చర్చ చేయదలచుకుంటే, సంతోషం, చేయండి. మీరు మానివేయదలచుకుంటే మీ ఇష్టం. చర్చ చేస్తూ.... 1-20 p.m.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) :- అధ్యక్షా, ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు ఏవో ప్రయివేటుగా జరిగిన విషయాల గురించి మాట్లాడుతున్నారు. వారి ప్రయివేటు ఉపన్యాసం మేము వినదలచుకోలేదు. సభ సాంప్రదాయాల ప్రకారంగా వారిని చర్చలో పాల్గొనమనండి. వారు అందరూ కలిసివచ్చి ఒక నిర్ణయానికి వచ్చి ఆ ప్రతిపాదనలు సభముందు చెప్పాలిగాని, మా నిర్ణయం మీరు అంగీకరించాలి అంటే సభ అంగీకరించవలసిన పని లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో ఏమీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు,

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:—నేను ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమంటే మీరు మాతో ఏమన్నా చర్చ ప్రారంభిస్తే మాత్రం దానిని సాంతం కొనసర్లకు విని తరవాత మీ ఇష్టంవచ్చినట్లు చేయండి. నిర్ణయం మేము చెప్పిందే చేయాలనడం లేదు. మీరు వినడం కూడా సంతోషం. నేను కృతజ్ఞతలు చెబుతాను. కానీ ఒక రోజు సమావేశానికి పిలిచి తర్వాత మమ్మల్ని వదిలిపెట్టి ఇంకెవరితోనో మాట్లాడి, తర్వాత నిర్ణయం చేయడం అంటే అది న్యాయం కాదు. సరైందికాదు. ఆ రకంగా మా వెనకాల నిర్ణయం చేస్తూ మమ్మల్ని కలుపుకోని చేసామని చెప్పడం మాత్రం ధర్మం కాదు. వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకి మార్చాలన్న సూచనను నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అనేక ప్రకటనలు చేస్తున్నారు. శాసన సభలో బిల్లులు ప్రవేశపెడుతున్నారు. వెనుకబడ్డ కాస్టులకు రిజర్వేషన్ ఇస్తాం అన్నారు. పంచాయితీలలో, పంచాయితీ సమితిలలో, జిల్లా పరిషత్తులలో ఇస్తామన్నారు. ఏమన్నా బిల్లు ప్రవేశ పెట్టారా? ఇప్పుడు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగ్ సందర్భంలో చర్చజరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సభ్యులే ఇద్దరు వాయిదా కోరారని మీరు అన్నారు. ఆ ఇద్దరూ ఇక్కడ లేరు. వారు అలా చెప్పడం మంచిదో కాదో దాని గురించి నేను చెప్పలేను. ఆ మీటింగులో నేను లేను. అసంబ్లీలో ఉన్నాను. ఆవాళ్ళ మాట్లాడటం కోసం అక్కడనుండి ఇక్కడకు వచ్చి ఉన్నాను, మీరు ఇంత ముఖ్యమైన నిర్ణయం చేసిన తదువాత వెనక్కు వెళ్ళడం మంచిది కాదు. ఈ బిల్లును నీళ్ళు కార్చడం సరైంది కాదు. మళ్ళీ వాయిదా పెట్టి ప్రతిపక్షంలో ఉన్న మనుష్యులను చూపించి వాళ్ళు చెప్పారు కాబట్టి అని మీరు చెప్పినప్పటికి జవాబుదారీ మీరే అవుతారు సుమా అని తెలుపుతున్నారు. 28వ తేదీన ఏ బిల్లు ప్రవేశ పెట్టారో ఆ బిల్లులన్నీ, ఆ రోజు ఏ వరుస క్రమంలో అయితే ప్రవేశపెట్టారో ఆ వరుసక్రమములో రిజర్వేషన్సుకు సంబంధించిన అన్నీ పాసు చేయాలని, ఆంధ్ర ప్రజానీకం ఎదురుచూస్తున్న ఈ రిజర్వేషన్సు సంపూర్ణంగా తేవాలని వెనక్కు వెళితే పొరబాటనీ, వెనక్కు వెళితే ప్రమాదమని మనవి జేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—అధ్యక్షా, సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిగారు పిలిచిన సమావేశానికి శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తిగారు కూడా వచ్చారు. ఆ రోజున వయోపరిమితిని 21 సం. నుంచి 18 సం.లకు తగ్గించాలనే ప్రస్తావన వారందరూ కూడా బలపరిచినటువంటిదే. మిగతా విషయాలు 1, 2 రోజులు వాయిదా వేస్తున్నట్లు బి.ఎ సి. లో ప్రతిపక్షాలవారు కోరినందున చేసినట్లు నాకు తెలిసింది. ఆ రోజు ఏ విషయం చర్చించారో వయస్సు పరిమితి తగ్గించడం విషయం, ఇది నిర్ణయం అయిపోతే దీనిప్రకారముగా గ్రామాలలో ఓటర్ల ఎన్యూమరేషన్ చేయవలసి యుంటుంది. దానికి కొన్ని నెలలు టైము పడుతుంది. మిగతా సవరణల విషయము టైము పట్టదు. దీనిని తొందరగా చేయాలనే ఆలోచనే తప్ప మిగతా వాటికి వెనక్కు పోతున్నామన్న సమస్యే లేదు. ప్రతిపక్షాలవారు మాకు కూడా అవకాశం ఇచ్చి మా వైపునుంచి కూడా సలహాన్ను తీసుకుని చేస్తే బాగుంటుందని కోరడంవల్ల ముఖ్యమంత్రిగారు

బి.ఎ.సి. గాని ఆ అవకాశం ఇచ్చారు. ఇందులో దురుద్దేశ్యం గాని, ఆలస్యం చేయాలనే ఉద్దేశ్యం గాని ప్రభుత్వానికి లేదు. ఈ వయసు పరిమితి తగ్గించే దానిని అందరూ వప్పుకొని పాసు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—రిజర్వేషన్సు సంబంధం విన బిల్లును ప్రతిపక్ష నాయకులు గౌతు లచ్చన్నగారు, మార్కిస్టు నాయకుడు సుందరయ్యగారు అడిగినారన్న కారణం చేతనే వాయిదా వేస్తున్నామని మీరు చెబుతున్నారా ?

శ్రీ యమ్. బాగారెడ్డి :—నేను బి.ఎ.సి. లో సభ్యుణ్ణి కాను. అక్కడ వారు సజషన్ చేసారని నాకు తెలిసింది కాబట్టి చెబుతున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ప్రస్తుతానికి ఈ బిల్లు వయస్సు 18 సం.లకు తగ్గిస్తూ అందరికి ఓటింగ్ హక్కు ఇచ్చే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిపక్షాలవారితో సంప్రదించి ప్రవేశ పెట్టారు. ఎన్నికలు జరిగేప్పటికి జనవరి వరకు ఎన్నికలు ప్రకృతి దృష్ట్యా కూడా జరిపించుకుంటాము అనే ఉద్దేశ్యం ఎవరికి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు జరిగే లోపల పంచాయితీ సమితిలు, జిల్లా పరిషత్తులు రద్దు చేసి అధికారుల చేతులలో పెట్టడం జరిగింది. గ్రామ పంచాయితీల వరకు సర్పంచ్‌లే అధికారంలో ఉన్నారు. వాళ్ళు కూడా రాజకీయంగా ప్రజలచే ఎన్నుకొనబడిన వారే. పంచాయితీరాజ్ మంత్రిగారు ఒక ఆదేశం జారీ చేయడం జరిగింది. గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు డ్రాయింగ్ పవర్సు తీసేసి డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసరుకు సర్పంచ్‌కు కలిపి జాయింట్‌గా చెక్ డ్రాయింగ్ పవర్సు పెట్టారు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎవరైనా కరప్టెడ్ పర్సన్ ఉంటే దానిని రిస్ట్రిక్టు చేయడానికి. నా అనుభవాన్ని బట్టి పంచాయితీ సర్పంచ్ 10 రు.లు తీసుకోవాలనే ఉద్దేశ్యం కలుగుతే అక్కడ ఉన్న ఆఫీసరుకు కూడా 30 రు.లు ఇచ్చి, ఆ మొత్తం 40 రు.లు కూడా ఫ్రాడ్ చేయడం జరుగుతున్నది. రాజకీయ వాదులను అలా రిస్ట్రిక్టు చేసి వాళ్ళ వాళ్ళ నైతిక బలాన్ని శంకించడంవల్ల ప్రజలకు వారి మీద విశ్వాసం లేని పరిస్థితి వస్తున్నది. కనుక సర్పంచ్‌లకు ఇదివరకు ఏ చెక్ డ్రాయింగ్ పవర్సు ఉన్నవో వాటిని తిరిగి వారికి ఇస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన వారి మర్యాదను కాపాడమని కోరుతున్నాను. సర్పంచ్‌కు సమావేశం సమితిలలో జరుగుతుంది. సమావేశానికి స్పెషల్ ఆఫీసర్లను అధికారులుగా పెట్టి శాసన సభ్యులను ఒక్కొక్క పంచాయితీ సమితి సర్పంచ్‌ల సమావేశానికి ప్రిసైడ్ చేయాలని పెట్టారు. ఆ ప్రిసైడింగ్ అనే సమస్యతో అక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఎ.ను చూడకుండా స్పెషల్ ఆఫీసరు, బి.డి.ఓ. అక్కడ నుండి క్లోజ్ చేసుకొని వెళ్ళిపోతున్నారు. స్పెషల్ ఆఫీసరు బి.డి.ఓ. ఈ పనులు సాంక్షన్ చేశామని చెప్పి మీటింగ్‌లో పెడుతున్నారు. కానీ ఈ పనులకు ప్రభుత్వం ఇంత గ్రాంటు ఇచ్చిందని గాని, ఎప్పీ చెప్పడం లేదు. ఏ పనులకు ఎంత ఇంపార్టెన్సు ఇవ్వాలనేది ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లకు తెలుస్తుంది. శాసనసభ్యులకు తెలుస్తుంది. కాని ఆఫీసర్లకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఆయన డిస్ట్రిక్టు కేడరులో ఉన్నటువంటి స్పెషల్ ఆఫీసరు, అందు

గురించి మంత్రిగారు, ఎమ్. ఎల్. ఏకి అధికారము ఇచ్చారు కాబట్టి కంప్లీటు పవర్సుతో అధికారము ఇచ్చేదానికి కన్సిడరు చేయాలని తమ ద్వారా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

1-30 p.m. శ్రీ పూల సుబ్బయ్య :—అధ్యక్షా, బడ్జెటు సెషనులో వోటింగు వాక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ఇవ్వాలని కట్ మోషను మూవ్ చేసిన వారిలో నేను ఒకడిని. ఆరోజు ఓటింగు కూడా జరిగింది. అయితే ప్రభుత్వము ఆనాడు దానిని ఓడించింది. ఈ రోజున మేము ఏదయితే చెప్పామో అది న్యాయమని యూత్ ని కూడా ఇన్‌వాల్వు చేయడము ద్వారా డెమోక్రసీ ఇంకా బలపడుతుందని ఒప్పుకున్నారు, అందుకు సంతోషము.

Mr. Speaker :—Better late than never.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇప్పుడు రెండు అంశాలు ఉన్నాయి. ఇది కేవలం పంచాయతీలకు డైరెక్టు ఎలక్షనులేనా లేక సమితులకు, జిల్లా పరిషత్తులకు కూడా నా అన్న అంశము చాలా శంకగా ఉన్నది. చాలామందికి అనుమానాస్పదముగా ఉన్నది. ప్రభుత్వము వెంటనే సుస్పష్టమైన ప్రకటన ఒకటి చేయడము ద్వారా ఆ శంక, అనుమానము పోగొట్టాలని కోరుతున్నాను. అందుచేత పంచాయతీలకు మాదిరిగానే సమితులకు, జిల్లాపరిషత్తులకు మేమే ప్రత్యక్ష ఓటింగు పద్ధతి ద్వారా ఎలక్షనులు జరుపుతామని ప్రకటన చేయాలి. ఇకపోతే మనము 14వ సెక్షనుకు ఎమెండు మెంటు తీసుకువచ్చాము. అంటే పంచాయతీలకు ఇది వరకు అసెంబ్లీకి ఉన్న ఓటర్ల లిస్టు కాకుండా వేరే ఎన్యూమరేట్ చేసి తయారు చేయాలని. ఇప్పుడు క్రొత్తగా ఎన్యూమరేషను చేసేటప్పుడు రెండు అంశాలు దృష్టిలో పెట్టుకోవాలి. దానిని తప్పకుండా ఇనస్ట్రక్షన్సు ద్వారా క్రింది లెవెల్ కు పంపాలి. ఒకటి హడావిడిగా చేసి లిస్టును తలాతోకా లేకుండా ప్రిపేర్ చేయకూడదు. 5, 6 నెలలలో ఓటర్ల లిస్టు తయారుగా ఉండాలని హడావిడిగా చేయకూడదు. ఎందుకంటే గ్రామాలలో కక్షలు, ఫేక్షన్సు ఉంటాయి. అందువల్ల ఎన్యూమరేషను సరిగ్గా జరగడానికి అవకాశంలేకుండా చేస్తారు. అందు వల్ల అట్లాంటివి ఏమీ లేకుండా, జరక్కుండా ప్రభుత్వం ఈ ఎన్యూమరేషన్ వర్కు చేసే టీచర్సు మొదలైన వారికి క్లియర్ ఇనస్ట్రక్షన్సు ఇచ్చి ఎలాంటి పొరపాట్లు జరక్కుండా చేయాలి. ఎన్యూమరేషన్ చేసే టీచర్సు పంచాయతీ రాజ్‌లో భాగస్వాములుగా ఉంటారు కాబట్టి వారు తప్పుడు డిక్లరేషను చేస్తే ఏ విధంగా ఎలక్షన్లలో ఓటరు తప్పుడు ఓటింగు జరిపితే ఏ శిక్ష విధిస్తామో అలాగే ఎన్యూమరేటర్సు తప్పుడు డిక్లరేషన్సు చేసి ఏమయినా పొరపాటు చేసినప్పుడు వారికి కఠినమైన శిక్ష విధిస్తామని అంటేనే తప్ప లేకపోతే సక్రమమైన ఎన్యూమరేషన్ జరగదు. అందువల్ల ఈ రెండు అంశాలు దృష్టిలో పెట్టుకొని సక్రమమైన ఇనస్ట్రక్షన్సు ఎన్యూమరేటర్సుకి ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత వార్డుల విషయంలో ఆఖరున మిగిలిన వోటర్సుని కలుపుతామన్నారు, అన్నీ కలిపితే అది పెద్దదయి పోతుంది కదా? 4, 5 లేక 10 ఓట్లు ఉంటే ఫరవా లేదు. లేకపోతే వాటిని సమంగా పంపకము చేయడం – మనము ఉద్దేశించినట్లు

సక్రమమైన విధంగా ఆలోచన చేసి చేయాలి. ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని 18 సంవత్సరాలు వయస్సు ఉన్న వారందరిని ఓటర్లుగా ఎన్యూమరేట్ చేసి వారికి ఓటింగులో పాల్గొని హక్కు కల్గించి డెమోక్రసీకి ఇంకా సక్రమమైన స్వరూపము రావడానికి వీలు కలిగించాలని కోరుతున్నాను. సమితుల, జిల్లాపరిషత్తుల విషయములో మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. సీతారాములు (నరసన్నపేట): —అధ్యక్షా, పంచాయతీ ఎన్నికలలో వయోపరిమితి 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం ముఖ్యముగా గ్రామీణ ప్రాంతములలో ఉన్న యువకులకు చక్కని అవకాశాన్ని ఇచ్చి స్థానిక స్వపరిపాలనలో మంచి అవకాశాన్ని కల్గించినట్లయింది. ఇది చక్కని సాహసోపేతమైన చర్యగా నేను భావిస్తున్నాను. కాని ఈ విషయంలో ఎన్యూమరేషన్‌లో బోగస్ లెక్కలు జరక్కుండా చూడాలి. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పార్టీలలో కక్షలు ఉంటాయి. అది మాత్రము చాలా జాగ్రత్తగా పరిశీలించి అటువంటి వాటికి ఆస్కారము లేకుండా 18 సంవత్సరముల వారందరికి ఓటు హక్కు కల్పించాలని కోరుతూ నేను దీనితో సంపూర్ణముగా ఏకీభవిస్తూ ఇది సమంజసమైనదని తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ- పడమర): —అధ్యక్షా ఇది పంచాయతీలకే కాకుండా మునిసిపాలిటీలకు కూడా వర్తిస్తుందా? నాకు సరిగా తెలియదు.

మిస్టర్ స్పీకరు : —మీరు ఆ బిల్లు వచ్చినప్పుడు మాట్లాడుదురు గాని.

శ్రీ పోతిన చిన్న : —నాకు పంచాయతీలలో కూడా అనుభవము ఉన్నది. నా అభిప్రాయము తెలియజేయదలచుకున్నాను. త్వరగా ఎన్నికలు పెట్టాలి అన్నది నా అభిప్రాయము. పార్లమెంటుకు ఎన్నికలు జరుపుకున్నాము, అసెంబ్లీకి ఎన్నికలు జరుపుకున్నాము. పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలకు సేవ చేయడానికి వీలుగా పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వెంటనే ఎన్నికలు జరిపి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాచూడాలి. 18 సంవత్సరములు అని పెట్టి ఇంకా ఎంతో దూరము తీసుకువెళ్ళడము మంచిది కాదని నా అభిప్రాయము.

శ్రీ యమ్. బాగారెడ్డి : —శ్రీ రామమూర్తిగారు మాట్లాడేటప్పుడు వారు చెక్ డ్రాయింగు పవర్ గురించి ఒక సమస్య లేవదీశారు. ఇంతకు ముందు ఆ విధమైన పద్ధతి ఉండేది. ఇప్పుడు సర్పంచులు డైరక్టుగా జాయింటు సిగ్నేచరు లేకుండా చెక్కులు డ్రా చేయవచ్చును. అటువంటి ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అటువంటి ఇబ్బంది లేదు. పూల సుబ్బయ్యగారు సమితులకు, జిల్లా పరిషత్తులకు డైరక్టు ఎలక్షనులు పెడితే బాగుంటుందని శెలవిచ్చారు. ఆ బిల్లు ఇంకా రెడీ కాలేదు కాబట్టి అది వచ్చినప్పుడు దాని విషయము చర్చించవచ్చు. ఇది ఏకగ్రీవంగా అందరూ ఒప్పుకుంటున్నారు కాబట్టి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be taken into consideration"

The Motion was adopted.

CLAUSES 2 to 6

Mr. Speaker :—The question is :

"That Clauses 2 to 6 do stand part of the Bill,"

The Motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

Mr, Speaker :—There is one amendment to clause 1, I put the Amendment to vote.

The question is :

In sub-clause (1) for "the Andhra Pradesh Gram Panchayats Second Amendment) Act, 1978", substitute "the Andhra Pradesh Gram Panchayats (Amendment) Act, 1978".

The amendment was carried.

Mr. Speaker :—The question is :

That clause 1 as amended do stand part of the Bill.

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

Mr. Speaker :—The question is;

Enacting Formula and Long Title do stand part of the Bill.

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Baga Reddy :—Sir I beg to move :

That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be passed.

Mr. Speaker :—Motion moved.

The question is ;

That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1978 be passed.

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978.

1-40 p.m. Sri P. Ganga Reddy :—Sir, I beg to move :

That the Andhra Pradesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978 be taken into consideration.

Mr. Speaker :—Motion moved.

The A. P. Intoxicating Liquors (Prohibition of Advertisement) Bill, 1978.

శ్రీ పి. గంగారెడ్డి:— అధ్యక్షా, మద్యపాన నిషేధం విషయమై 12 సూత్రాలు 1975 లోనే అంగీకరించబడ్డాయి. వాటిపై ఇది మొదటి అడుగు అని చెబుతున్నాను. ఇంతకు ముందు ఆంధ్ర ప్రాంతంలో 1937లో మద్యనిషేధ చట్టం అమలులో ఉండేది. దానిని రిపీల్ చేసినప్పుడు మూడు శతన్లను మాత్రమే వుంచి మిగతా వాటిని రిపీల్ చేశారు సె. 6 మాత్రం ఉండడం వల్ల అది తెలంగాణకు వర్తించని కారణంగా రెండు భాగాలకు వర్తించేటట్లు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. క్లాజు 2 డెఫినిషను, ఎడ్వర్‌టయిజ్‌మెంటు గురించి చెప్పబడింది. క్లాజు 3 లో ప్రొహిబిషన్ ఎడ్వర్టయిజ్‌మెంటు విషయం, ఎప్పుడు కాగ్నిజబుల్ అయ్యేది వివరాలున్నాయి. క్లాజు 4లో అమలు చేసే అధికారం విషయం ఉంది. క్లాజు 6లో కాంపౌండ్ చేసే అధికారం, క్లాజు 7లో కాగ్నిజబుల్ అఫెన్సెస్ చూపించారు. క్లాజు 8 లో ఎబెట్‌మెంట్ చేసినా ఎటెంప్టు చేసినా బాధ్యత విషయం చెప్పబడింది. క్లాజు 9లో ఎగ్జెంప్షన్స్ ఇచ్చారు. క్లాజు 10లో కంపెనీ సెక్రటరీలు డైరక్టర్లు తప్పుచేస్తే వారికి బాధ్యత విషయం చెప్పబడింది. క్లాజు 11లో ప్రభుత్వానికి రూల్సు చేసే అధికారం, రూల్సు చేసిన తరువాత రెండు సభల పటాలపై పెట్టాలని ఉంది. ఈ బిల్లు పాసైన తరువాత గవర్నరుకు పంపబడి ప్రెశిడెంటుకు కూడా వంపి ఎసెంట్ తీసుకుంటారు ఐపిసి అంశాలు ఇందులో ఉన్నందువల్ల. ఇందులో కాంట్రవర్సీ కాని భేదాభిప్రాయం కాని ఉండే అవకాశం లేదు. దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తూ తమ ముందు పెడుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— అధ్యక్షా, మొన్నటి రోజున గౌరవనీయులైన ఎక్సైజ్ మంత్రిగారితో మాట్లాడాను. ఒకే ప్రశ్న సూటిగా వేసాను. మంజూ కేఫే అండ్ బార్ అని సైన్ బోర్డు ఉంటుంది ఈ బిల్లులో ఉన్న క్లాజు ప్రకారం అది కాగ్నిజబుల్ అఫెన్స్ అవుతుంది, అతడు పనిషబుల్ అవుతాడు. ఈ అభిప్రాయం సరైనదా కాదా అని అడిగాను వారి జవాబు రాలేదు. వైన్ షాప్ అని పేరు పెడితే పనిషబుల్ అవుతాడు, ఇప్పుడు ఉండే వైన్ బోర్డులు సరిగా లేవు, లేదా అవి ఉండనే రాదంటే అదే ఉద్దేశంతో ఈ బిల్లు తెచ్చి ఉంటే చాలా సంతోషం. దానిని సంపూర్ణంగా అంగీకరిస్తాం, కాని దానిని అమలు చేస్తారా అని అడుగుతున్నాను. ఈ బిల్లువల్ల ఆంధ్ర ప్రొహిబిషన్ చట్టంలోని సె. 6 ఇనెఫెక్టివ్ అవుతుంది. సె. 6 ఆంధ్రలో అమలులో ఉన్నప్పటికి దాని క్రింద ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. అదే పద్ధతిలో ఒక డెడ్ స్టాట్యూట్ గా దీనిని తీసుకురావాలనే భావమైతే ఇంతటి స్వీపింగ్ ప్రొవిజన్ తీసుకురా కూడదు. ఇందులో ఎడ్వర్టయిజ్‌మెంటు అనేది ఇంక్లుజివ్ డెఫినిషన్. చాలా వైడ్‌గా ఉంది. షాప్స్‌కు ఉండే సైన్ బోర్డులకు కూడా ఎగ్జెంప్షన్ లేదు. ఇందులో ఉన్న కాంపౌండింగ్ ప్రొవిజన్ వంటిది ఏ చట్టం లోనూ లేదు. డిపార్టుమెంటు వారు ఈ చట్టం క్రిందట నేరం చేసినాడని అనుమాన పడితే వెంటనే కాంపౌండ్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. కాంపౌండింగ్ అనేది సి అర్ పిసి క్రింద ఉంది. కోర్టులో ఛార్జిషీటు పెట్టిన తరువాత కంప్లెయినెంటు ఎక్నాలెడ్జ్ రాజీపడితే కాని కొన్ని సందర్భాలలో కోర్టు పర్మిషనుతో కాని కాంపౌం

డింగ్ ఉంటుంది. ఇక్కడ కోర్టు పర్మిషన్ అక్కరలేదు. డిపార్టుమెంటు వారు అనుమానపడితే ఐదు వేల రూపాయిల మేరకు కాంపౌండింగ్ చేయవచ్చును. ఈ యాక్టు క్రింద ఎలాంటి అఫెన్సెస్ చేసినప్పటికి బాధ్యులుగా ఉండవలసిన పని లేదని ఐదు వేల నజరానాతో ఇన్ష్యూర్ చేసుకోవచ్చును, ఇంత వైడ్ పవర్స్ డిపార్టుమెంటుకు ఉండడం ఏ చట్టంలోనూ లేదు, అనుమానం ఉంటే చాలును. ఛార్జిషీటు కూడా అక్కరలేదు. వానివద్ద ఐదు వేలు తీసుకుని రు. 500 లకు కాంపౌండ్ చేసినట్లు వ్రాసినా ప్రొహిబిషను ఉండదు. సె. 6 మాత్రమే ఇనెఫెక్టివ్ అవుతుంది అన్నారు. ఆంధ్ర ప్రొహిబిషన్ చట్టంలో మూడు సెక్షన్లు మిగిలాయి. ఈ బిల్లు ద్వారా సె. 6 ను తీసివేస్తున్నామని మంత్రిగారు ఎక్స్ప్లెనేటరీ నోట్ లో చెప్పారు. మిగిలిన సెక్షను మాత్రం ఎందుకు ఉంచారు ? ప్రియాంబుల్ మాత్రమే మిగిలిన ఆ పనికిమాలిన మాత్ ఈటెన్ చట్టాన్ని స్టాట్యూట్ బుక్ లో ఉంచే బదులుది ఆంధ్ర ప్రొహిబిషన్ యాక్టు ఈజ్ హియర్ బై రిపీల్డ్ అంటే బాగుంటుంది. అందులో మిగిలిందిఏమీ లేదు. ఇంతవరకు సె. 6 మాత్రం ఉండేది. అది ఇనెఫెక్టివ్ కావడంతో మిగిలింది ఏమీ ఉండదు. బిల్లు ఉద్దేశాన్ని సంతోషంగా బలపరుస్తున్నాను. ఈ బిల్లు గమ్యస్థానాన్ని చేరాలంటే కాంపౌండింగ్ అధికారం డిపార్టుమెంటుకు లేకుండా చేయాలి. ఎడ్వర్టయిజ్ మెంటు డిఫినిషన్ చాలా వైడ్ గా ఉంది. దానిని ప్రాక్టికల్ రియలిస్టిక్ ఔట్ లుక్ తో మాడిఫై చేయడం అవసరం.

1-50 p.m. శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా, ఈ ప్రచార నిషేధ బిల్లును మంత్రివర్యులు ప్రవేశపెట్టారు. ఇది ప్రచారాన్ని నిషేధించడం మాత్రమేనా ఇంకా లోతుకు వెడుతుందా అనే సంశయం నాకు వస్తోంది. నిన్న 24వ తేదీన ఈనాడు పత్రికలో సాంఘిక శాఖామంత్రిగారు చేసిన ప్రకటన పూర్తిగా బ్యాక్ వర్డు ప్రాంతానికి అంతా కూడా నిషేధాన్ని అమలు చేస్తామని కేంద్రంలో ఒప్పుకుని వచ్చినట్లు ఆ ప్రకటనలో కనబడుతోంది. మొరార్జి దేశాయ్ కి అనుకూలంగా ఈ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి ఇది మొదటి స్టెప్పు రెండవ స్టెప్పు అనేది వ్యక్తం చేసే విధంగా ఈ బిల్లు ఉంది. మొత్తం మీద సంపూర్ణ మద్యనిషేధం తీసుకురావాలి అనుకుంటే మన ఆంధ్రదేశం పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉంది. ఈ నిషేదాన్ని అమలు చేయాలి అనుకుంటే సుమారు 30 లక్షల మంది నిరుద్యోగులు అయిపోయే ప్రమాదం లేకపోలేదు. 30 లక్షల మందిని నిరుద్యోగం పాలుచేసే ప్రమాదం ఉంది. అంతే కాకుండా మన ప్రభుత్వ బొక్కసంలోనికి వచ్చే సుమారు 108 కోట్ల రూపాయలు పోతుంది. ఇది మీ అందరికీ తెలిసినదే. 1937 నుంచి ఈ నాటివరకు ఇది కొనసాగుతూనే ఉంది. గీత కార్మికులకు రక్షణలేదు. చిత్రవిచిత్రమైన చట్టాలు వస్తున్నాయి. గీత కార్మికులను కష్టాలకు గురిచేసేటటువంటి చట్టాలు ఉన్నవి. చట్టాలను సవరించడం లేదు. ఈ చట్టాలను సవరించాలి. ఇవి అన్నీ వాదిస్తున్నానని నేను మద్యనిషేధానికి వ్యతిరేకినని అనుకోవచ్చు. 30 లక్షల మంది నిరుద్యోగులు అవకుండా హామీ ఉంటే బాగుండును. ఇది చేస్తాము అది చేస్తామని చెబుతూ ఉన్నారు. 30 సంవత్సరాలుగా బాధపడుతున్న కార్మికుల మీద ఇంకో దెబ్బ కొట్టడం

జరుగుతోంది తప్ప ఏమీ లేదు. మేము సొసైటీలకు ఇస్తామని చెబుతూ ఉన్నారు. మూటికి 5 శాతం పెంచుతూ వస్తున్నారు. చెట్టుకి పన్ను మొదళ్ళకి పన్ను అనేక విధాల పన్నులు వేసి పారిశ్రామికుల రక్తాన్ని శ్రమను దోపిడి చేయడం జరుగుతూ ఉంది. వారి వృత్తిని వేలము వేసి వేలములో డబ్బు ఎక్కువ పెట్టిన వారికి ఇస్తారు. 30 సంవత్సరాలు అయి స్వాతంత్ర్యం వచ్చినా కార్మికులకు రక్షణ లేదు. ప్రచార నిషేధం అంటున్నారు. హైదరాబాదు సికిందరాబాదు వంటి పెద్ద పట్టణాలలో ప్రచార నిషేధంకన్నా మద్య నిషేధమే బాగుంటుందని పిస్తుంది. ఇది ఆ పరిధిలో వర్తింప చేయటానికి గందరగోళమైన పరిస్థితి వస్తుంది. ప్రచారాన్ని మాత్రం నిషేధిస్తే నాకు అభ్యంతరం ఉండదు. మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు కాకుండా చేస్తామని మంత్రివర్యులు ఈ సభలో హామీ కనుక ఇచ్చినట్లయితే ఈ ప్రచార నిషేధాన్ని ప్రవేశపెడితే హామీ కనుక ఇచ్చినట్లయితే యీ ప్రచార నిషేధాన్ని ప్రవేశపెడితే బాగుంటుందని అభిప్రాయపడుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—అధ్యక్షా, ఇంత కంటే పనికిమాలిన అవ్యక్తమైన నిరుపయోగమైన, హాస్యాస్పదమైన కేవలము రాజకీయ ప్రచారభరితమైనటువంటి శాసనం నాకు మరొకటి కనబడలేదు. ఇటువంటిది తీసుకువచ్చి ఇంత తెలివైన శాసన సభ్యులు ఉన్నచోట ప్రవేశపెట్టినటువంటిది ప్రభుత్వాన్ని ఏమనాలో తెలియదు. అడ్వర్ టైజుమెంటు చేయవద్దు, చక్కగా అమ్మండి మీ ఇష్టము వచ్చినంత అమ్మండి, త్రాగవలసినంత త్రాగండి, ఎంతైనా హంగామా కానియ్యండి, మేము ఆటంకము చెప్పము. దానికి కావలసిన లైసెన్సు ఇస్తాము. దానికి కావలసినటువంటి వేలము జరపటానికి లోపము లేదు. ఆ ఉన్న శాసనానికి ఎక్కడా ఎమెండుమెంటుగాని మార్పుగాని ఏమీ లేదు. ఎడ్వర్ టైజుమెంటు వీరు చేయవద్దు, గోడలమీద వ్రాయవద్దు. లేదా ఫిలిమ్ ఎడ్వర్ టైజుమెంటు వద్దు. అంటున్నారు. జిగ్ జిగ్ మనే అడ్వర్ టైజు మెంటువద్దు అంటున్నారు. పారాచూట్ ద్వారా అడ్వర్ టైజ్ మెంటు చేయవద్దు అంటున్నారు. ఇట్లా మిమ్ములను మీరు మోసం చేసుకుంటూ లెజిస్లేటర్స్‌ని మోసం చేయడం ఎందుకు. మీరు వర్తకం చేసుకోడానికి సంపూర్ణమైనటువంటి స్వేచ్ఛను వారికి ఇవ్వడమే కాకుండా పబ్లిక్ ఆక్షన్ వేస్తూ మీరే ఎడ్వర్ టైజుమెంటు చేస్తూ ఉన్నారు. ఎప్పటికప్పుడు చెట్టులకు వేలము ఉన్నది. కల్లు కొట్టుకు వేలము ఉన్నది. మీరు ఎడ్వర్ టైజుమెంటు చేస్తూ ఉన్నారు. వారిని వద్దు అంటున్నారు. ఇంతకన్నా సెల్ఫ్ డిసీట్ ఏమి ఉంది. ఇక్కడ ఇంటిలిజెంటు మెంబర్స్ ఉన్నారు. వై డు యు ఇండల్జ్ ఇన్ ది సార్టఫ్ సెల్ఫ్ డిసీట్ ? లెజిస్లేచర్స్‌కి ఈ విధమైన అవమానం ఎందుకు. ఇంత పనికిమాలిన శాసనం చేశామని చెప్పుకోడానికి. ఇంత పూర్తి భంగకరమైనటువంటి అభిప్రాయం ఏమీ లేనటువంటి ఈ శాసనం దీనిని చక్కగా విత్‌డ్రా చేసుకొని త్రాగుడు కట్టించే మార్గాలు (మనం కట్టించలేమనుకోండి) ప్రబోధం చేయండి. నైతిక ప్రబోధం చేయండి. రాజగోపాలాచారిగారి ఉపదేశాన్ని పాటించండి. ధర ఎక్కువ చేయండి. టెంపరెన్సు చేయండి. అంతేగాని ఇట్లాంటి శాసనాన్ని

తీసుకువచ్చి మమ్ములను మిమ్ములను పబ్లిక్ ని మోసము చేయకండి. మిమ్ములను మీరు మోసం చేసుకొని మమ్ములను కూడా మోసము చేయక ఈ శాసనాన్ని విత్ డ్రా చేయవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

2-00 p. m. శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడిన తెలుగు భాష చాలా బాగా వుంది. వారు తెలుగుమాట్లాడేటపుడు వారికి తెలుగు బాగా రాదేమో అని అనుమానపడుతూ వుంటారు. కాని చాలా బాగా వుంది చక్కగా మాట్లాడినారు. He has spoken very excellently and he will very soon, excel all of us. తక్కిన విషయాలు బిల్లుకు సంబంధించి వారు చెప్పిన అభిప్రాయాలే నావికూడా.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—అధ్యక్షా, పీనుగకు వెంట్రుకలు తీసివేస్తే అది బరువు తగ్గుతుందని సామెత. చెప్పినట్లు ప్రచారం మానివేస్తే త్రాగకుండా పోతారంటే మనలను మనము మోసము చేసుకొనడము, ప్రజలను మోసము చేయడము అన్నమాట. షాపులు తగ్గిస్తామని చెబుతున్నారు. 8 షాపుల బదులు ఒక షాపు పెట్టి 4 వేలకు బదులు షాపుకు 20 వేల రూపాయలు ఆదాయము వస్తే పద్ధతి వుంటుంది ఏదో మధ్య నిషేధాన్ని అమలు జరపడానికి దీనిని అమలుజరుపుతున్నామని చెప్పడానికి ఇది ఉపయోగపడుతుంది. చట్టము చేశామని చెప్పుకొనడానికి ఉపయోగపడుతుంది. దీనివల్ల ఉపయోగము మాత్రము ఏమీ లేదు. సిగరెట్టు త్రాగితే ఆరోగ్యము పాడవుతుందని సిగరెట్ పైన వ్రాసి వుంటుంది దానివల్ల త్రాగడము మానివేశారా? మొత్తము సారాయి త్రాగడాన్ని నిషేధించాలి గాని ఈ విధంగా పెట్టడము వల్ల ఏమీ ఉపయోగము లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, అడ్వర్ టైజ్ మెంట్స్ చాల దారుణంగా వుంటున్నాయి. వేంకటేశ్వర ప్రభుత్వ సారాయి దుకాణము అని, పీసీ తారల పేరుతో వాణిశ్రీ సారాయి దుకాణము అని వుంటున్నాయి. మద్యనిషేధాన్ని పూర్తిగా అమలుచేస్తే మంచిదే అనుకోండి. అలాంటి అడ్వర్ టైజ్ మెంట్స్ చేయడంవల్ల భగవంతుణ్ణి అపవిత్రము చేయడం జరుగుతున్నది. వాటిని ఎంత త్వరగా తీయించగలిగితే అంతమంచిది.

శ్రీ. జి. రామచంద్రరాజు :—అధ్యక్షా, మంచి సవరణను తీసుకువచ్చారు. కాని ఈ శాసనాలు, ఆర్డినెన్సులు మద్యపానాన్ని ఆపలేవు శారీరకంగా మానసికముగా చావతల్లన్ని అరికట్టలేనప్పుడు ఈ శాసనాలు ఏమీ ఆపలేవు. ప్రజలలో మద్యపానముపైన సాంఘికమైన మార్పు తీసుకురావాలి. నేను త్రాగుతూ వుంటాను, నా కొడుకు త్రాగడానికి ఒప్పుకోను అంటే వీలుపడదు. శారదా చట్టం చేసిన తరువాత బాల్య వివాహాలను అరికట్టగలిగారా? వరకట్న నిషేధపు చట్టాన్ని చేసినంత మాత్రాన కట్నాలు తీసుకోవడం మానివేశారా? అందువల్ల సమాజములో నైతికమైన మార్పు తీసుకురావాలి. నిషేధము పూర్తిగా అమలు

కానంతవరకు అడ్వర్టయిజ్‌మెంట్స్ లేకపోయినా త్రాగుతారు. కాని కంటికి కన్పించే అడ్వర్టయిజ్‌మెంట్స్‌ని తొలగించాలనే ఉద్దేశ్యముతో ఈ సవరణను తీసుకువచ్చారనుకోండి. దీనిని బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లుపైన ఎక్కువమంది గౌరవ సభ్యులు పాల్గొనకపోయినా పాల్గొన్నవారు మంచి సూచనలు యిచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అయ్యపురెడ్డిగారికి ధన్యవాదాలు చెబుతున్నాను. దీనిపైన ప్రశ్నలు వేస్తాను, మీరు బాగా తయారై రావాలని నేను రాబోయే రోజున అయ్యపురెడ్డిగారు అన్నారు. మంజు కేఫ్ అని, అగర్వాలా బార్ అని వుంటున్నాయి. సెక్షన్ 8 ఇన్‌వోక్ చేస్తారా అని వారు అడిగారు. సెక్షన్ 3 లో ఇది ఎప్పటివరకు అయితే సొలిసిట్ చేయదో అప్పటివరకు ఈ సెక్షన్‌ని ఇన్‌వోక్ చేసే అవకాశము లేదని మనవిచేస్తున్నాను. అడ్వర్‌టైజ్‌మెంట్స్ విషయము క్లుప్తముగా ఈ సెక్షన్లో తెలుపలేదని అన్నారు: వివరంగా యిచ్చాము. ఇంకా అవసరమైతే ఇన్‌క్లూడ్ చేస్తాము. 37 ఆక్టులో వున్నదానికి ఇదివరకు ఆంధ్రలో ఎప్పుడూ అమలు చేయలేదు. స్టాట్యూట్ బుక్ లో వట్టి చట్టముగానే వుండిపోయింది అని అన్నారు. ఈ సారి తప్పక అమలు చేస్తాము. 37 ఆక్టు క్రింద సెక్షన్ 1 (8) అనవసరంగా పెట్టారు అన్నారు. దానిని ఎందుకు రిపీల్ చేయలేదు అన్నారు. అది ఎక్సైజ్ ఆక్టు క్రింద సస్పెండ్ చేయడం జరిగింది. కనుక దీనిలో దానిని రిపీల్ చేసే అవకాశము లేదు. ప్రొహిబిషన్ పాలసీ పైన ఈనాడు లో వచ్చిన విషయము చినమల్లయ్యగారు చెప్పారు. అది వేరే సందర్భములో మాట్లాడే విషయం. దానికి దీనికి సంబంధము లేదు. వివరాల లోకి పోదలచుకొనలేదు. పరశురామ నాయుడుగారు చెబుతూ ఇది యూజ్‌లెస్ బిల్ అన్నారు. చాలా చక్కగా మాట్లాడినారు యూజ్‌లెస్ బిల్ అంటే వారు ఎట్లా ఆలోచిస్తే అట్లా చెప్పవచ్చు. మేము చేసే ప్రయత్నాన్ని అప్రిషియేట్ చేయాలని మనవి చేస్తున్నాను. ఒక అడుగు ముందుకు వేస్తున్నాము. దీనిని ఎట్లా అమలు చేస్తామనేది చూసిన తరువాత యూజ్‌లెస్‌గా వుందా, యూజ్‌ఫుల్‌గా వుందా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. కాని ఇప్పుడే యూజ్‌లెస్ అనడము న్యాయము కాదు, లెజిస్లేచర్‌కు అవమానముగా వుంది అన్నారు. కొంత కాలమయిన తరువాత They will be proud for having enacted this Bill in this Assembly. ఆ రోజుకోసము ఎదురు చూస్తూ వుంటాము. శ్రీ రామమూర్తిగారు బిల్ పైన మాట్లాడలేదు. కాని నా తెలుగు భాషగురించి మాట్లాడినారు. అది నాకు ఎంకరేజ్‌మెంట్‌గా భావిస్తున్నాను. వారిని గురువులుగా భావించాము. నేను తప్పు చెప్పకుండా చేసే బాధ్యత వారిమీద వుంది. వారికి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. చట్టము చేయడం వల్లనే మంచిగా తయారవుతారా? సిగరెట్టు పెట్టె పైన పొగ త్రాగుట ఆరోగ్యానికి మంచిది కాదు అని వ్రాసివున్నా మానివేశారా అలాగే దీనికి అదే గతి పడుతుందని శ్రీ రాఘవరెడ్డిగారు అన్నారు. ఫిర్మ్‌నెస్‌గా అమలుచేసే ప్రయత్నము చేస్తాము. వైన్ బోర్డు దేవుని పేర పెట్టారని శ్రీ రామారావుగారన్నారు. దేవునికి ఇంపార్టెంటుకు

ఎంత సంబంధము వుండనేది వేరే సందర్భములో చెబుతాను. ఆ పేర్లకు ఈ చట్టానికి ఏమీ సంబంధము లేదు. రామచంద్రరాజుగారు కూడ ఈ సవరణను బలపరచినందుకు వారికి కూడ నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

2-10 p. m. శ్రీ ఇ. అయ్యపురెడ్డి:—మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నకు సమాధానంగా అది రాదు, సెక్షన్ 3 క్రింద అఫెన్స్ కాదు అని అన్నారు. ఎందుచేతనంటే సొలిసిటింగ్ చేయడం కాదు కనుక అన్నారు. ఒక్కసారి సెక్షన్ 2 చదవండి.

> 2. (1) 'Advertisement' includes any notice, circular label, wrapper or other document or a cinematograph film or slide used, or any sky-sign or sign-board, baloon, parachute or other similar device employed, or any announcement made, orally or by any means of producing or transmitting light, sound or smoke, as a means of method of attracting public attention;

ఎడ్వర్టైజ్‌మెంట్ అంటే సైన్‌బోర్డు కూడా వస్తుంది. సెక్షన్ 3 చూడండి.

3. Whoever prints or publishes, in any newspaper, book leaflet, booklet or any other single or periodical publication, any advertisement or otherwise displays any advertisement to public view in any manner whatsoever in any place, whether public or private, or distributes any advertisement or other matter, soliciting the use of, or offering any liquor, shall be........

బార్ అంటే ఆఫరింగ్ లిక్కర్, ఆఫర్ అంటే ఇట్ ఈజ్ ఎవైలబుల్ అని బార్ ఆర్ వైన్ షాప్ అని బోర్డు వేస్తాడు, అంటే ఇట్ ఈజ్ ఆఫర్డ్ ఫర్ సేల్.

The intention of the sign board is that particular goods are available for sale; and it is for sale.

> "......or offering any liquor, shall be punished with imprisonment for a term which may extend to six months or with fine.."

ఇది కాగ్నిజబుల్ అఫెన్స్, ఎవరైనా రిపోర్టు ఇవ్వవచ్చు.

Whoever prints or publishes, in any newspaper, book, leaflet or any other single or periodical publication, any advertisement or otherwise displays any advertisement to public view in any manner whatsoever in any place whether public or private బార్ అండ్ కేఫ్ అంటే సొలిసిటింగ్ క్రిందకు వస్తుంది. బార్ అంటే సొలిసిట్ చేసినట్లే కదా. ఎడ్వర్టైజ్‌మెంట్ అనేది చాలా వైడ్‌టరమ్‌గా వుంది. ఇట్ ఇంక్లూడ్స్ సైన్ బోర్డ్ అది వున్నా ఫరవాలేదన్నారు. సైన్‌బోరు పెట్టారంటే యు ఆర్ సొలిసిటింగ్ ఎ కస్టమర్.

మిస్టర్ స్పీకర్ :—నాకు తెలిసినంతవరకూ బార్ అని వ్రాసినంత మాత్రాన సొలిసిటింగ్ కాదు. ఇదిగో, ఇది త్రాగితే బాగా వుంటుంది, త్రాగండి అని ఎడ్వర్ టైజ్ మెంట్ వుండకూడదు అని ఉద్దేశం అనుకుంటాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఆ ఉద్దేశానికి పరిమితి అయి యాక్టు వుంటే సంతోషమే. కాని ఆ ఉద్దేశానికి దాటి, పరిమితికి దాటి చాలా దూరం పోయింది. ఒక మంచి బొమ్మ వేసి బార్ అండ్ కేఫ్ అంటాడు. అంటే అప్పుడు సొలిసిటింగ్ అవుతుంది. వైన్‌షాప్ అంటే యు ఆర్ అఫరింగ్ ఫోర్ సేల్ అని. Even oral statements of offer comes under offence. Because they come under soliciting. You are soliciting customers. You are offering a particular goods for sale. If it is not soliciting, whatelse is soliciting?

Sri P. Ganga Reddy :—It may be a source of information, or announcement; but it may not be soliciting, it is not 'offer'. It is only information.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఎడ్వర్ టైజ్ మెంటుకు, ఇన్ఫర్మేషన్‌కు ఎలా తేడా చూపిస్తారు ? ఎడ్వర్ టైజ్ మెంటుకు డెఫినిషన్ ఇచ్చారు. ఇంక్లూజివ్ డెఫినిషన్ ఇచ్చారు. కోల్డ్ బీర్ సోల్డ్ హియర్ అని వుంటుంది.

Is it not advertisement ? Can you say it is not advertisement? 'COLD BEER SOLD HERE'.

Mr. Speaker :—It must induce a person. Then only..

Sri E. Ayyapu Reddy :—Section 3 is very wide. Let the Government take a policy decision that there should be no signboards.

Sri P. Ganga Reddy :—We will certainly do it.

Sri E. Ayyapu Reddy :—Please reconsider it, and if necessary take the opinion of your Advocate-General or your Law Secretary because it is a cognigable offence. I can file a complaint against Agarwal Wines, if he has displayed because he has committed an offence, under that particular Section.

శ్రీ ఘాట్టం శ్రీరామ్మూర్తి :—ఒకాయన ఇక్కడచేపలు అమ్మబడును అని బోర్డు పెట్టాడు. ఇక్కడ కాకపోతే ఇంకెక్కడయినా అమ్ముతున్నావా. ఇక్కడ అనేది చెరిపేయి అని ఒకాయన అంటే అతను ఇక్కడ అనే మాటను చెరిపేశాడు. మరొకాయన వచ్చి అమ్మబడును అనే మాట ఎందుకయ్యా. అమ్మటానికి కాక కొనటానికి తెచ్చావా ఏమిటి, అమ్మబడును అనే మాటను చెరిపేయి అన్నాడట. దానితో ఆవ్యక్తి అమ్మబడును అనే మాటను చెరిపేశాడట. మరొకతను వచ్చి చేపలు ఎందుకు వ్రాశావయ్యా, చేపలు కాకపోతే నువ్వు మంచి గంధం అమ్ముతున్నావా ఏమిటి, వాసన వస్తుంటే చేపలు అని ఎందుకు వ్రాశావు, అది చెరిపేయి అన్నాడట. అప్పుడు ఆ వ్యక్తి చేపలు, అనే మాటను కూడా చెరిపేశాడట. దాంతో మొత్తం బోర్డూ పోయింది. వ్యాపారము పోయింది,

బోర్డు లేకుండా వ్యాపారం చేయలేడు. వ్యాపారం చేసినంత కాలం బోర్డు వుండాలి, మీరు ఏ పద్ధతిలో చేస్తారో నాకు తెలియదు కాని బోర్డు వుండాలి.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—సెక్షన్ 3 చూడండి. ఆర్ ఆఫరింగ్ అని వుంది.

మిస్టర్ స్పీకర్ :—దాని అర్థం అది కాదన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అది కాకపోతే ఈ బిల్లు అనవసరం.

Mr. Speaker .—The question is:

"That the Andhra Pradesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978 be taken into consideration."

The motion was adopted, and the Bill was considered.

Mr. Speaker:—I put the clauses to vote. The question is.

"That Clauses 2 to 12 do stand part of the Bill.

The motion was cdopted and Clauses 2 to 12 were added to the Bill.

Mr. Speaker: —The question is:

"Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ganga Reddy :—Sir. I beg to move :

"That the Andhra Pradesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978 be passed.

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. గంగారెడ్డి :— ఈ బిల్లును ఏకగ్రీవంగా సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అధ్యక్షా. ఎక్సైజ్ క్రింద 100 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఇందులో 75 పర్సెంటు నిరుపేదల నుండి వస్తున్నదే. ఆ 75 కోట్ల రూపాయలను జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ క్రింద వేసుకోకుండా నిరుపేదల సంక్షేమం కోసం కేటాయించండి. పేదలకు న్యాయం కలుగజేయాలంటే ఆ మొత్తాన్ని వారికే పూర్తిగా కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి :—అది వేరే విషయం, దాన్నిగురించి విడిగా ఆలోచించాలి.

Mr. Speaker :—The question is:

"The Andhra Pradesh Intoxicating Liquors (Prohibition of Advertisements) Bill, 1978 be passed."

The motion was adopted and the Bill was passed.

m. Mr. Speaker:—Now the House stands adjourned to meet again at 8-30 a.m. tomorrow the 27th June, 1978.

(The House then adjourned to meet again at 8 20 a.m. on Tuseady 27th June 1978.)